
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 09, అక్టోబర్ 2023 | 16 పేజీలు

## విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపేది విద్య

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



2లో...

# మిన్నంటుతున్న దళితుల..

# నిరసనలు

2 లో..







ప్రభాతవార్త సూర్యాపేట

**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం యూనిట్ల కేటాయింపులో పారదర్శకత పాటించడం లేదంటూ దళితులు చేస్తున్న నిరసనలు రోజురోజుకు మిన్నంటుతున్నాయి. తెలంగాణప్రభుత్వం దళితుల సాధికారికత కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. వారి సంక్షేమం అభివృద్ధి దృష్ట్యా ప్రారంభించిన పథకం అమలులో పలు లోపాలు చోటు చేసుకుంటున్నాయనిపలువురు దళితులు, దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

ఒక్కొక్క దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఈ పథకం కింద ఆర్తిక సహాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 2021 ఆగస్టు 4న యాదాద్రి భువనగిరి జిల్లాలో వాసాలమర్రి గ్రామంలో ఈ పథకం ప్రారంభమైంది. 76 మంది దళిత కుటుంబాలకు 7.60 కోట్ల నిధులు విడుదల చేశారు. ఒక్కొక్క దళిత కుటుంబానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తూ యూనిట్లు కేటాయించారు. పరిశ్రమలు ఉపాధి, వ్యాపార మార్గాలను ఎంచుకొని దళిత సమాజం అభివృద్ధి చెందేందుకు ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టారు. 2021 సంవత్సరంలో బడ్జెట్‌లో దళిత ఎంపవర్‌మెంట్ స్కీం పేరుతో వెయ్యి కోట్లు కేటాయించినట్లు 2021 ఫిబ్రవరి 10న నల్లగొం డ జిల్లా హాలియాలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి

తలనొప్పిగా మారిన యూనిట్ల కేటాయింపు

ఎన్నికల వేళ వివాదాల గోల

ప్రతి నియోజకవర్గంలో యూనిట్ల సంఖ్య పెంపునకు డిమాండ్



2 లో..

## కాంగ్రెస్ టికెట్లపై ఆశావాహుల ఎదురుచూపులు

అభ్యర్ధుల జాబితాపై సర్వత్రా ఉత్కంఠ

10 తర్వాతనే అభ్యర్థుల ప్రకటన

భువనగిరి ప్రభాతవార్త:

ఎన్నికల నోటిఫికేషన్ రెండు మూడు రోజుల్లో రానున్న నేపథ్యంలో తుది జాబితా కోసం కాంగ్రెస్ ఆశావాహులు కళ్ళలో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రెండు సార్లు సమావేశమైన రాష్ట్ర ఎన్నికల స్టీరింగ్ కమిటీ చివరి సమావేశం ఢిల్లీలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో తుది జాబితాను తయారుచేసి ఈనెల 10వ తేదీ తర్వాత ఏఐసీసీ ప్రకటించే అవకాశాలున్నాయని ఆ పార్టీ ఢిల్లీ స్థాయి నాయకులు తెలిపారు. అభ్యర్ధులను ప్రకటించిన అనంతరం అసంతృప్తుల బెడద ఎక్కువ కానున్న నేపథ్యంలో వారిని బుజ్జగించడానికి పార్టీ సీనియర్ నాయకులను రంగంలోకి అధిష్టానం దించనున్నది. చివరి జాబితాను ప్రకటించే ఒకరోజు ముందే ఏఐసీసీ



రెండవ విడత గొర్రెల పంపిణీ

# ఎప్పుడో ..?

చింతపల్లి, ప్రభాతవార్త :

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడానికి గొల్ల కురుమలకు రాయితీపై గొర్రెలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలాల వారీగా అర్హులను గుర్తించిన అధికారులు రెండు విడుతల్లో జీవాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. తొలి విడత పంపిణీ కార్యక్రమం 2018 -2019లో ప్రారంభమైంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం

-అటకెక్కిన గొర్రెల పంపిణీ పథకం

-గొర్రెల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

-రెండో విడతలో 10,871 యూనిట్లు లక్ష్యం

-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



2 లో..

## రైతు బంధు ఇచ్చి లిక్కర్‌తో పేదలను దోచుకుంటున్న ప్రభుత్వం

16లో..

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి



2లో...

## సోలీపురం బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

**ఉప ఎన్నిక హామీ అమలు**

మునుగోడు అక్టోబర్ 8 ప్రభాతవార్త

మునుగోడు - సోలీపురం మద్యలో పెద్ద వాగు ఉండటంతో వర్షాలకు వాగును దాటించే పరిస్థితి లేక కొన్ని ఏళ్లుగా

# మిన్నంటుతున్న దళితుల నిరసనలు

(మొదటి పేజీ తరువాయి..)

కెసిఆర్ ప్రకటించారు. ప్రతి సంవత్సరం 2 లక్షల మందికి ఈ పథకం అమలు చేసేలా ప్రభుత్వం నిర్ణయించింది. తొలివిడతలోరాష్ట్ర వ్యాప్తంగా 38 వేల 323 దళిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున 4,441.8 కోట్లు మంజూరు చేసింది. రెండవ విడత అక్టోబర్ 2న రాష్ట్ర ఐటి మంత్రి కెటిఆర్ హైదరాబాద్‌లో ప్రారంభించారు. రెండవ విడతలో 2023-24 బడ్జెట్‌లో 17,700 కోట్లు ఈ పథకం అమలుకు ప్రభుత్వం కేటాయించింది. ఒక్కొక్క నియోజకవర్గంలో 1100 మంది దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరేలా నిర్ణయించి అమలుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గంలో పథకం అమలు చేస్తున్నప్పటికీ పలు చోట్ల నిరసనలు అసంతృప్తులు చోటు చేసుకుంటున్నాయి. ఏ గ్రామాల్లోఎవరికి యూనిట్లు కేటాయించాలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆమోదం పొందాలి. ఆ తరువాత లబ్ధిదారుల జాబితా ఎస్‌సి కార్పోరేషన్‌కు పంపుతారు. రూ.10 లక్షలు ఒక్కొక్క యూనిట్‌కు కేటాయిస్తారు. ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారికే యూనిట్లు మంజూరవుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తిరిగి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించాల్సిన అవసరం లేదు. ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుంది. గ్రామాల్లో యూనిట్లు కేటాయించడం జరుగుతుండడంతో నిరసన సెగలు ప్రారంభమయ్యాయి. అర్హులు ఉన్నప్పటికీ అందడం లేదని గ్రామాల్లో పలువురు దళితులు ఆందోళనలు చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎవరి పేరు చూపిస్తే వారికే యూనిట్లు కేటాయించడం ఎంతమేరకు సమంజసమని విమర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 6న హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయం ముందు గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన దళితులు ఆందోళన చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి అర్హులైన దళితులందరికీ పథకం వర్తింప చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న హుజూర్‌నగర్ మండలం పాలకీడు మండలంలో ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి పర్యటన నిమిత్తం వెళ్లగా పలువురు దళితులు ఆయనను అడ్డుకొని నిరసన తెలిపారు. అదే విధంగా నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల,చిల్లేపల్లి గ్రామాల్లో ప్రధాన రహదారిపై దళితులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం అనంతగిరి మండలం వాయిలాసింగారం గ్రామంలో ప్రజాప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. అర్హులైన దళితులందరికీ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 110 0 మంది దళితులకు యూనిట్లు కేటాయిస్తే గ్రామానికి పది మందికి మించి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వివాదాలు తలెత్తుతున్నాయి. ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. కొందరికి అర్హత లేనప్పటికీ దళితబంధు యూనిట్లు కేటాయిస్తున్నారని అధికార పార్టీ నాయకులే పేర్కొనడం గమనార్హం. కొన్ని గ్రామాల్లో ఐదారుగురు మాత్రమే దళితబంధు యూనిట్లు పొందారు. దీంతో మనస్పర్థలు ఏర్పడుతున్నాయి. అసంతృప్తులు చోటు చేసుకుంటున్నాయి. యూనిట్ల కేటాయింపు అధికార పార్టీకి తలనొప్పిగా మారింది. పథక ఉద్దేశం మంచిదైనప్పటికీ లబ్ధిదారుల కేటాయింపు సంఖ్య తక్కువగా ఉండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎన్నికల ముందు పంచాయతీలు కొనితెచ్చుకున్నట్లుగా ఉంది. దళితబంధు ఎవరికైతే ఇచ్చారో వారే ఓట్లు వేస్తారా...? మిగిలిన దళితుల ఓట్లు అవసరం లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వంలో చొరవ తీసుకొని యూనిట్ల సంఖ్య పెంచితే తప్ప నిరసనలు సద్దుమణిగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇంతకు ముందు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కూడా అర్హులకు అందలేదని పలుచోట్ల ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. సిపిఎం సిపిఐ, సిఐటియు నాయకుల మద్దతుతో ఆందోళన చేపట్టి అర్హులందరికీ డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆ తరువాత బిసిల్లో 14 కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఎంతోమంది దరఖాస్తులు చేసుకొని నేటికీ ఆర్థిక సహాయం నిమిత్తం ఎదురుచూస్తున్నారు. రెండవ విడతలో ఆర్థికసహాయం మంజూరవుతుందని అధికారుల, ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో కూడా దళితబంధు యూనిట్ల కేటాయింపులో వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే. సమస్య ఆర్డీఓ, కలెక్టర్ దృష్టికితీసుకెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఈ విషయంలో న్యాయం చేయాలని దళితులు చేపట్టిన ఆందోళనకు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేటికీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దళితబంధు యూనిట్లు కేటాయిస్తున్న తరుణంలో రోజురోజుకు నిరసనల సెగ ఊపందుకుంటుంది. ప్రభుత్వం, అధికారులు ఏమి చేయనున్నారో వేచి చూడాల్సిందే.

## విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపేది విద్య

ప్రభాతవార్త సూర్యాపేట

విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపేది విద్య అని విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని కార్పోరేట్‌కు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. చివ్వెంల మండలం ఐలాపురం వద్ద 4.2 కోట్లతో నిర్మించిన గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి విద్యతోనే సాధ్యపడుతుందన్నారు. కష్టపడి చదివి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. సమాజాన్ని పట్టిపీడి స్తున్న కులాల అంతరాలు పోవాలంటే విద్యతోనే సాధ్యపడుతుందన్నారు. జ్యోతిరా వుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సంతుసేవాలాల్, ప్రజలను విద్యవైపు మళ్లించే విధంగా పోరాటాలు చేశారని వారి ఆశయాలకనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలన్నింటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసినట్లు పేర్కొన్నారు. మన ఊరు మనబడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ద శ కలిగిందన్నారు. కళాశాలకు కాంపౌండ్ వాల్ రోడ్డు, సోలార్‌స్ట్రీట్ లైట్లు సిసి కెమెరాల ఏర్పాటును నిధులు మంజూరు చేసినట్లు త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంక ట్రావు, గ్రామ జడ్‌పిటిసి సంజీవనాయక్, సర్పంచ్ సునిత, ప్రిన్సిపాల్ మంజుల, అధికారులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట లోని దాసాయిగూడెంలో ఎస్‌సి కమ్యూనిటీ హాల్, ఏడవ వార్డులో ఎరుకల కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించారు. 21 వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ముదిరాజ్, వలు కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపనచేసిన అనంతరం మంత్రి మా ట్లాడారు. ఆయా కులాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో క్క భవనానికి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజు ల్లో సూర్యాపేట దేశంలోనే నెంబర్‌వన్ పట్టణంగా తయారవుతుం దన్నా రు. అన్ని మతాలను, జాతులను సాంస్కృతులను గౌరవిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ప్రభుత్వం బిఆర్‌ఎస్ అన్నారు. సూర్యాపేట పట్టణం గణనీ యమైన అభివృద్ధి సాధించిందన్నారు.బిఆర్‌ఎస్‌కు అండగా నిలబడాలన్నారు.

## కాంగ్రెస్ టికెట్లపై ఆశావాహుల ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి..)

సీనియర్ నాయకులు హైదరాబాదులో మాకం పెట్టి పార్టీలో జరిగే పరిణామాలను పరిశీలించి అసంతృప్తులను బుజగించే ప్రయత్నం చేస్తారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కలిసికట్టుగా పనిచేసి అనంతరం అసంతృప్తి వాదులు అందరికీ సరైన వాదులందరికీ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఢిల్లీ పెద్దలు హామీ ఇవ్వనట్లు తెలిసింది. ఇప్పటికే 50 స్థానాలలో అభ్యర్థులు ఫైనల్ అయ్యారని, ఇద్దరు లేదా ముగ్గురు పోటీ పడుతున్న మిగతా సెగ్మెంట్లలో స్క్రీనింగ్ కమిటీలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో విడతల వారీగా అభ్యర్థుల లిస్టు ప్రకటించే అవకాశాలున్నాయి అని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. బీసీలకు 30 సీట్లు ఇవ్వాలని బీసీ నేతలు పట్టుబడుతున్న నేపథ్యంలో అధిష్ఠానం గెలుపు గుర్రాలకే టికెట్లని స్పష్టం చేస్తున్నట్లు బీసీ నాయకులు వసంతృప్తి చేస్తున్నారు. బీసీలకు సరైన న్యాయం జరగకపోతే ప్రతి సెగ్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థులకు బీసీలు బిగిస్తారని హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు పార్లమెంటు నియోజకవర్గాలైన నల్గొండ, భువనగిరి పార్లమెంటు సెగ్మెంట్‌లలో రెండు రెండు స్థానాలలో బీసీలకు కేటాయించాలని బీసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం బలమైన నాయకులు ఉనన కారణంగా బీసీలకు టికెట్లు ఇచ్చే అవకాశం ఏబసీసీకి లేకుండా పోయింది. నల్లగొండ పార్లమెంటు ప్రాంతంలో బీసీలకు అవకాశం దొరకకపోయిన నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జనగాం, ఆలేరు, భువనగిరి అసెంబ్లీ స్థానాలలో బీసీలకు టికెట్ ఇవ్వాలని బీసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఆలేరు బీర్ల ఐలయ్య పేరు దాదాపు ఖరారు అయినట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. కుంభ అనిల్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌ను వదలి బిఆర్‌ఎస్ అధికార పార్టీలో చేరారనే నేపథ్యంలో భువనగిరి బీసీలకు ఇవ్వాలని టికెట్ కోసం రామాంజనేయులు గౌడ్, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, తంగళ్లపల్లి రవికుమార్, పోతున్న ప్రమోద్ కుమారులు ఇటీవల వరకు ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం ఆహ్వానించి ఇచ్చిన హామీ కారణంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కారణంగా బీసీలు ఒక అడుగు వెనుక వేసి టికెట్ ఇస్తే చేస్తాం లేకుంటే పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి మద్దతిచ్చి గెలిపించుకుంటామని ప్రకటిస్తున్నారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరిన అనిల్‌కుమార్ రెడ్డి తన ప్రచార కార్యక్రమ వేగాన్ని పెంచి తిరిగి ప్రజల్లో కార్యకర్తల్లో మమేకమవుతున్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ ప్రకటించిన టికెట్ ఆశించి భంగపడే ఆశావాహులు కుంభానికి ఎంతవరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకం.

## సోలీపురం బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

గ్రామంలోని ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అత్యవసర సమయంలో వాగు దాటలేక కొన్ని సందర్భాలలో ప్రజలు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి దాపురించేది. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఉండగా సోలీపురం గ్రామస్తులుమంత్రిని కలిసి గోడును వెల్లబోశారు. అందుకు మంత్రి ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలవగానే సోలీపురం బ్రిడ్జి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నేడు మంత్రి హామీతో ఆ కష్టాలు తీరనున్నాయి. రూ.404.50 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తూశనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోలీపురం బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించండి వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, ఐబి డీఈ ప్రేమ్‌కుమార్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ నకిరెకంటి పద్మ యాదయ్య, ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ ఎప్పుడో ..?

(మొదటి పేజీ తరువాయి..)

ఏడేళ్ళు గడిచినా అర్హులకు అందని ద్రాక్షలా మిగిలింది. రెండవ విడత గొర్రెల కోసం డీడీ తీసిన గొల్ల కురుమలకు గొర్రెలు ఇప్పటికే అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రాయితీపై అందించే గొర్రెలు ఎప్పుడు వస్తాయోనని ఎదురుచూస్తున్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ద్వారా అర్హులను గుర్తించి రెండు విడుతల్లో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రతి యూనిట్‌కు 20 ఆడ గొర్రెలతో పాటు ఒక మగ గొర్రెను అందజేయాలని నిర్ణయించింది. తొలి విడత గొర్రెల యూనిట్లను 2018 -2019లో పంపిణీ చేసింది. కాగా రెండవ విడత కోసం గొల్ల, కురుమలు ఎదురుచూస్తున్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా 518 మంది ప్రభుత్వానికి డీడీ చెల్లించి ఎదురుచూస్తున్నారు.

-మండలంలో పరిస్థితి ఇలా ..

మొదటి విడత గొర్రెల పంపిణీ 2018 -2019లో గ్రామాల వారీగా చింతపల్లి, వింజమూర్ నసర్లపల్లి, తీదేడు, పికె మల్లేపల్లి, యం.మల్లేపల్లి, పోలేపల్లి, గోడుకొండ్ల, హోమంతలపల్లి, మదనాపురం, కుర్మేడు, తక్కెలా పల్లి, చాకలి శేరుపల్లి, గొల్లపల్లి వ్యాప్తంగా 1015 మంది ధరఖాస్తు చేసుకోగా 638 మందికి 13398 గొర్రెలను లబ్ధిదారులకు అందజేశారు. రెండో విడత గొర్రెలను ఘడియ గౌరారం (ఉప్పరపల్లి), మల్లారెడ్డిపల్లి, క్రిష్ణరాయని పల్లి(రాయనిగూడెం), కుర్మపల్లి గ్రామాల గొల్ల కురుమలు 650 అప్లికేషన్ చేసుకోగా 518 డీడీలు చెల్లించారు. ఒక్కొ యూనిట్‌కు రూ.43.750 చొప్పున డీడీలు చెల్లించి 5 నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు గొర్రెలు పంపి ణీ కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా 518 మం ది లబ్ధిదారులు 43,750 చొప్పున ప్రభుత్వానికి 22,66,2500లు డీడీలు చెల్లించారు. మిగిలిన వారు సైతం డీడీలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నప్పటికి గొర్రెల పంపిణీ విషయంలో ప్రభుత్వం నుండి ఎటువంటి స్పష్టత లేకపో వడంతో అర్హులైన వారి నుండి పశుసంవర్ధక శాఖ అధికారులు డీడీలు తీసు కోడం లేదు. తమకు గొర్రెలు ఇవ్వకుంటే కనీసం తాము చెల్లించిన డీడీలు తమకు అందజేయాలని గొల్ల, కురుమలు అధికారులను కోరుతున్నారు.

మంత్రివర్గ సమావేశంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం ప్రారంభిస్తామని ప్రకటించడంతో గొల్ల కురుమల్లో గొర్రెల పంపిణీ చర్చనీయాంశంగా మారింది. డీడీలు చెల్లించి ఏళ్ళు గడుస్తున్నప్పటికి గొర్రెల పంపిణీ కావడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది చివరి నెలలో అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని భావించిన ప్రభుత్వం ఇప్పుడు గొర్రెల పంపిణీ ప్రారంభిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో తక్కువ సమయంలో గొర్రెల పంపిణీ అసాధ్యం అనేది పశు సంవర్ధక శాఖ అధికారుల నోటి నుండి వస్తున్న మాట. వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ గొల్ల, కురుమల ఓట్ల కోసమే ఎన్నికల ముందే గొర్రెల పంపిణీ పాట పాడుతున్నారని గొల్ల, కురుమల నుండి వస్తున్న మాట.

-ప్రభుత్వ మార్గదర్శకా ప్రకారమే

-జె.జె పాల్, చింతపల్లి పశుసంవర్ధక శాఖ అధికారి

ప్రభుత్వం అదించిన మార్గదర్శకాల ప్రకారమే సబ్సీడీ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తాము. పకడ్బందీగా రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. బడ్జెట్ లేనందున గొర్రెల పంపిణీ ఆలస్యం అవుతుంది. సాధ్యమైనంత తొందరలో లబ్ధిదారులందరికి సబ్సీడీ గొర్రెలను అందించడానికి కసరత్తులు చేస్తున్నాము. ఎన్నికలు సమీపిస్తున్న వేల గొర్రెల పంపిణీ అసాధ్యమని మా డీడీలు మాకు చెల్లించాలని లబ్ధిదారులు మా దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్యను పరిష్కరిస్తాం.

# రాబందుల పథకంగా దళితబంధు : మండవ వెంకటేశ్వర్లు

## - తాళ్లమొల్కాపురంలో దళితుల ర్యాలి

*గరిడేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*

దళితబంధు పథకం రాబందుల పథకంగా మారిందని తెలుగుదేశం పార్టీ హుజుర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ ఆరోపించారు. మండలంలోని తాళ్లమొల్కాపురం గ్రామంలో ఆదివారం దళిత బందు పథకం ఎంపికలో అవకతవకలు జరిగాయంటు దళితులు ర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలికి సంఘీభావం తెలుపుతు ఆయన మాట్లాడారు. తాళ్లమొల్కాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, గ్రామసర్పంచు బినామీలకు, ఎమ్మెల్యే అనుచరు లకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. దళితులందరికి ఇస్తామని చెప్పి కొంతమందికే పథకం అమలుచేసి అదికూడ వారికి అనుకూలమైన వారికి ఇవ్వటం అన్యాయ మన్నారు. దళితుల కుటుంబాల మధ్య చిచ్చు పెడుతున్న ఈపథకానికి ఎంపిక చేసిన యూనిట్లను వెంటనే రద్దు చేసి గ్రామసభల ద్వారా లబిదారులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ర్యాలికి కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వట్టికూటి బాబు, టిడిపి రైతుసంఘం అధ్యక్షులు వట్టికూటి అంజయ్య, వట్టికూటి లింగయ్య, మండవ శేషయ్య, పెండెం



ధనంమూర్తిలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు కోట సాలయ్య, పోలేపల్లి రాంబా బు, కత్తి వెంకటేశ్వర్లు, కత్తి సైదులు, కుర్రి పీటర్, నకిరకంటి వీరస్వామి, కోట సుధాకర్, కోట గోపి, అవిరేని అంజయ్య, మహేష్, జానయ్య, అబ్బి, వంశీ, అబ్బురం, సాయి, రామకృష్ణ, కాశమ్మ, శకుంతల, మచ్చ పద్మ, కోట ధనమ్మ,జానమ్మ, కోటమ్మ, లలిత, గురవమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాయినిగూడెంలో మహిళల రాస్తారోకో

## – దళితబంధు పథకంలో లబ్దిదారుల ఎంపికపై నిరసన

*గరిడేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*

మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆదివారం సాయంత్రం దళిత మహిళలు రాస్తారోకో నిర్వహించారు. రాయినిగూడెం గ్రామానికి దళితబంధు పథకం కింద 14మందిని ఎంపిక చేశారని లబ్ధిదారుల ఎంపికలో దళారులకే పెద్దపీట వేశారని మహిళలు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి నిజంగా పనిచేసిన వ్యక్తులు కనుమరుగవుతున్నారని నిరుపేద కుటుంబాలకు చెందిన అనేక మంది అర్హులై ఉన్నప్పటికి వారిని కాదని దళారులు చెప్పిన వారిని ఎంపికచేశారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి ఆదరణలేని సమయంలో గ్రామశాఖ అధ్యక్షులుగా సంవత్సరాల తరబడి పనిచేసిన వ్యక్తి నేడు దళితబంధు పథకానికి అర్హతలేని వ్యక్తిగా మిగిలిపోయారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో పేదోడు పేదవాడిగానే ఉంటున్నారని దళితబంధు పథకం ఎంపికను వ్యతిరేకిస్తు కోదాడు – మిర్యాలగూడ రహదారిపై మహిళలు రాస్తారోకో నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో దోసపాటి సంపూర్ణ రాంబాయి, మౌనిక, సైదమ్మ,మైసమ్మ, రమణ, వీరకుమారి, తిరపమ్మ, బుజ్జమ్మ, కామేశ్వరమ్మ, నాగమణి, ధనమ్మ, లాజరమ్మ, పద్మ, నాగమణి, మరియమ్మ, శైలజ, విమల, లచ్చమ్మ, వెంకరత్నం, లిమిక్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:*



హాలియాలో ఏర్పాటు చేసిన కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరుమలగిరి గ్రామ సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ బుర్రి రాంరెడ్డి, నిడమనూరు మండలం నుంచి మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, ముప్పారం చాపల చైర్మన్ కట్ల సైదమ్మ, మాడ్గులపల్లి మండలం నుంచి జెర్రిపోతుల సైదులు, పగిడి వెంకన్న, పోలేబోయిన బిక్షంయాదవ్, గుర్రంపోడు మండలం నుంచి బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, అనుముల మండలం నుంచి చింతగూడెం గ్రామానికి చెందిన పిల్లి బాలకృష్ణ, కూరాకుల అశోక్, అనుముల గ్రామం నుంచి పోలే మధుసూదన్, పార్టీలో చేరగా వారికి జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు.

# హైద్రాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 8 పభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని హైద్రాబాద్ తరహాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పాటుపడుతన్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టపాక గ్రామంలో ఏర్పాటు చేసిన గృహ లక్ష్మీ లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో గత 10 నెలల కాలంలో రూ.550 కోట్ల నిధులతో వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను కేటాయించి హైద్రాబాద్ తరహాలో అభివృద్ధి చేయడం కోసం శక్తిం వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కా్రయరమకంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిడిఓ రాములు, తహశీల్దార్ కృష్ణ, సర్పంచు సామల భాస్కర్, ఎంపిటిసి మర్రి వసంత నర్సిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారురులు తదితరులున్నారు.

# పట్టణాల అభివృద్దే బీఅర్ఎస్ లక్ష్యం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:*



పట్టణలు, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా బీఅర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అదివారం అనుముల మండలం పేరూరు గ్రామంలో ఎమ్మెల్సీ నుండి మంజూరైన ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మాణ పనులను అయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఅర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రావుల చినబిక్షం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబు, షేక్ మున్నా, పోషం శ్రీనివాస్‌గౌడ్, మనాది పురుషోత్తం యాదవ్, సర్పంచ్‌లు కిరణ్, రామునాయక్, బొమ్ము సైదులు,యాదవ్, లక్ష్మణ్ నాయక్, అంజాద్‌ఖాన్, అవుల సైదులుయాదవ్, మనాది శేఖర్ యాదవ్, పసుల శ్రీనుయాదవ్, పసుల శ్రీరాములుయాదవ్, బూరుగు సైదులు, షేక్ జానీ, కరీ,ం జలీల్‌పాషా, మక్బూల్, మధుచారి, అవుల శ్రీనివాస్, బీమా నాయక్, రమేష్, హైమద్ అస్గర్, కొట్టాల శ్రీను పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా కోడి గిరిబాబు

*చండూరు,8అక్టోబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కోడి గిరిబాబు పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మశాలిల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు.ఇతను చండూరు సర్పంచ్‌గా 5సంవత్సరాలు పనిచేశారు. అంతేకాకుండా ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.



# జియాపల్లి గ్రామ మహిళలను మోసం చేసిన ఎమ్మెల్యే పైళ్ల : బిజెపి నేత గూడూరు

*బీబీనగర్, అక్టోబర్ 8 పభాతవార్త*



బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామ మహిళా సంఘాలకు కేటాయించిన స్థలంలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరిపి డబ్బులు దండుకుంటున్న ఎమె మ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అనుచరులు, సర్పంచు, ఎంపిపిలపై చర్యలు తీసుకోక పోవడం, సదరు స్థలంలో పాల శీతలీకరణ భవన నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు స్థలాన్ని ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అండ దండలతో అక్రమాలకు పాల్పడుతున్నారని, మహిళా సంఘాలకు కేటాయించిన స్థలంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మండలంలోని అధికారులు ఎమ్మెల్యేకు కొమ్ము కాస్తున్నారన్నారని ఆరోపించారు. మహిళా సంఘాలకు కనీస సమాచారం లేకుండా వారిని అవమాన పర్చారన్నారు. మహిళా సంఘాలకు కేటాయించిన స ్థలంలో ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే భవన నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, జియాపల్లి బూత్ అధయ క్షులు సంగీతం చంద్రమౌళి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సాయి, వెంకటేష్, శేఖర్, శ్రీనివాస్, క్రిష్ణ, బాలరాజు, వినయ్, వేణు, రవీందర్, సాయి, మహిళా సంఘాల ప్రతినితులు తదితరులున్నారు.

# ఎన్నికల జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రాల ఏర్పాటు

*జన్నారం రూరల్, ప్రభాతవార్త*

జన్నారం మండంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల జిల్లా తనిఖీ కేంద్రాలనె ఏర్పాటు చేశారు. జన్నారం ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని కలమడుగు ఇందనపల్లి గ్రామాల వద్ద ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లా మండలానికి నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దు ఇందనపల్లి వద్ద ఒకటి జగిత్యాల జిల్లా సరిహద్దు కలమడుగు వద్ద ఒకటి సరిహద్దు తనకి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# స్నేహితునిపై బ్లేడుతో దాడి కేసు నమోదు

*నాగార్జునసాగర్, అక్టోబర్08, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో స్నేహితునిపై బ్లేడ్‌తో గొంతుకోసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేది 7.10.2023 సాయంత్రం 7.30 సమయంలో స్థానిక బుద్ధ వనంలో పర్యవేక్షకుడిగా పనిచేస్తున్న పుట్టపాక విష్ణువర్ధన్ (28) పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. తాను విధులు నిర్వర్తిస్తుండగా సాయంత్రం 5 గంటలకు హిల్ కాలనీకి చెందిన తన చిన్ననాటి స్నేహితుడు అయిన నల్లగంతుల నితిన్ అనే వ్యక్తి ఫోన్ చేసి రమ్మని పిలవగా విష్ణువర్ధన్ అక్కడికి వెళ్లేసరికి అతను మద్యం తాగుతూ, తన గురించి చెడు ప్రచారం చేస్తున్నాడని నేపంతో మనసులో పెట్టుకొని గొడవ పెట్టుకోవడంతో ఇద్దరికి వాగ్వాదం జరిగి మద్యం మత్తులో నితిన్, తన దగ్గర ఉన్న బ్లేడు సహాయంతో విష్ణువర్ధన్ మెడపై కోసి పారిపోవడం జరిగింది. ఇట్టి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి నిందితుడిని ఆదినములోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై సంపత్ తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల నిర్బంధం



ముందు టెంటు వేసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి నాయకులలో గ్రామపంచాయతీలో నిర్బంధించారు. స్వార్ధంతో రాజకీయ నాయకులు పేదవారికి అందాల్సిన సహాయాన్ని దళితులలో ఉన్నతవర్గానికి చెందిన వారికి కేటాయిస్తున్నారని ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారని తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

అనంతగిరి, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో నాయకులకు చిక్కులు ఎదురవుతున్నాయి. దళితులలో పేదవారికి సహాయం చేసే ఉద్దేశ్యంతో కేసీఆర్ తీసుకున్న ప్రతిష్ఠాత్మక నిర్ణయంతో గ్రామాలలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఆదివారం మండల, గ్రామస్థాయి నాయకులను గ్రామపంచాయతీలో దళితులు నిర్బంధించారు. గ్రామానికి 9 నుండి 18 యూనిట్లు మంజూరు అయినట్లు దళితులు పేర్కొన్నారు. వీరిలో పేదవారికి దళితబంధు సహాయాన్ని అందజేయాలని గత వారం రోజుల నుండి ఆందోళన చేపట్టారు. ఈ విషయంపై ఎంపీపీని కలిసి దళితబంధును నిష్పక్షపాతంగా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పేదవారిని గుర్తించి కేటాయించాలని కోరారు. అలా కాకపోవడంతో మూడు రోజుల నుండి పేద దళితులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆదివారం గ్రామపంచాయతీ ముందు టెంటు వేసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి నాయకులలో గ్రామపంచాయతీలో నిర్బంధించారు.




# నివాళులర్పించిన నాయకులు

నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన విద్యుత్‌శాఖలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నెమ్మాది సుధాకర్ మృతి పట్ల నాయకులు సంతాపం ప్రకటించారు. ఆదివారం జరిగిన దశదినకర్మలో పాల్గొని సుధాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి బాణాల కవితనాగరాజు మాట్లాడుతూ ఆయన మృతి తీరని లోటన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్‌సేవలను అందిస్తున్న సుధాకర్ ప్రమాదవశాత్తు జరిగిన విద్యుదాఘాతానికి మృతి చెందాడన్నారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, మధుబాబు, వీరస్వామి, నల్లమాద నారాయణరావు, లాల్‌మహ్మద్ గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కోదాడ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోసిన కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల 1981–84 బ్యాచ్ బిఏ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కళాశాల చదువు పూర్తిచేసుకుని నాలుగు దశాబ్దాలు అయిన తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్న ఆరు పదుల వయసు దాటిన మిత్రులందరూ కలుసుకొని ఆనంద సంబరాలలో మునిగిపోయారు. కళాశాలల నాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి ఉద్యమాల్లో ఈ బ్యాచ్‌లో మృతి చెందిన గడ్డం విద్యాసాగర్ రెడ్డితోపాటు పలువురికి ఘనంగా నివాళులర్పించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటిగురువులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ బరతారావు, రంగారావు ప్రసన్నాంజనేయులు, అందే సత్యం, మేరీ కుట్టి జోసెఫ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కళాశాలలో చదువుకోవటం తమ



అదృష్టమని గురువులు తమకు విద్యతోపాటు సంస్కారాన్ని కూడా నేర్పారని సమాజం పట్ల గురుతరమైన బాధ్యతను అవగతం చేశారని పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె. రమేష్, తుమ్మ ప్రసాద్, కెవి, శశిధర్, కోనేరు శ్రీనివాసరావు, వక్కవంతుల నాగార్జున, యస్. రామిరెడ్డి, పందిరి నాగిరెడ్డి, కోడారు రాణి, విజయ, ఇందిరా, నరసింహారావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.


# కాజ్‌వే మరమ్మతులు జరిపించాలి

నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని రత్నవరం గ్రామ వెలుపల ప్రధాన రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వే మరమ్మతులను జరిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. కాజ్‌వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురిసినపుడు కాజ్‌వే దెబ్బతినడంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. వాహనాల రద్దీతో కాజ్‌వే దెబ్బతిన్నందున మరమ్మతులు జరిపించాలని సుదీర్ కోరారు. ప్రధాన రహదారిపై అలుగుపై నిర్మించిన కాజ్‌వే దెబ్బతిన్నప్పటికీ అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిత్యం ఈ కాజ్‌వే ద్వారా ఎన్నో గ్రామాల వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికీ ఆందోళనలు చేసినప్పటికీ ఫలితం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు.

# ఉచిత వైద్యశిబిరం

అనంతగిరి, ప్రభాతవార్త :



మండల పరిదిలోని పాలారం గ్రామంలో అరుణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ కొండా రాంబాబు మాట్లాడుతూ .. బీపీ, షుగర్, ఈసీజీ పలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. హుజూర్‌నగర్ రోడ్డు పై ఓవర్ పక్కన గల అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో రూ.10లకే ఓపీ చూస్తున్నామని, కోదాడలో అత్యాధునికమైన పరికరాలలో అందుబాటులోకి తీసుకువచ్చి కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. చైర్మన్ కొండా రాంబాబును, వైద్యసిబ్బందిని గ్రామపెద్దలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్రమ్మ, ఎంపీటీసీ సంధ్యాసైదులు, కొత్తపల్లి బాలతోటయ్య, బెల్లంకొండ ఏడుకొండలు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, పుల్లయ్యగౌడ్, ప్రభాకర్, రామకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా యడ్లపల్లి

కోదాడ రూరల్, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా కోదాడకు చెందిన సీనియర్ న్యాయవాది యడ్లఉన్నల్లి వెంకటేశ్వర్లు నియమితు లయ్యారు. ఈ మేరకు కోదాడలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ బొల్లం మల్లయ్య యదవ్ ఆయన నియామక పత్రం అందజేశారు. అదే విధంగా సహాయ అధికార ప్రతినిధులుగా సెగ్గెం వెంకటాచలం, షేక్ నాగుల్ పాషాలను నియమించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ..రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని అధికార ప్రతినిధులు వివరించాలని కోరారు. అధికార ప్రతినిధిగా నియమితులైన యడ్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన బార్ అసోషియేషన్ అధ్యక్షుడు నాగార్జున రావు, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు చింతకుంట్ల రామిరెడ్డి, బిఆర్ఎస్ లీగల్ సెల్ సీనియర్, జూనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను తప్పనిసరిగా నెరవేరుస్తామని తెలిపారు.

# కానిస్టేబుల్స్‌గా సెలక్ట్ అయిన అభ్యర్థులకు సన్మానం

నడిగూడెం అక్టోబర్ 8 ప్రభాతవార్త



సివిల్ కానిస్టేబుల్స్‌గా సెలక్ట్ అయిన అభ్యర్థులను ఆదివారం స్థానికంగా ఘనంగా సన్మానించారు. మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన రాంబాబు సివిల్ కానిస్టేబుల్‌గా, శివకృష్ణారెడ్డి, ఆదేవిధంగా టిఎస్ఎస్‌పి కానిస్టేబుల్స్‌గా శ్రీకాంత్, శంకర్‌నాయక్‌లు సెలక్ట్ కావడంతో కోచ్, పీఈటి పల్లపు నాగేశ్వరరావు, యువకులు సన్మానించారు. నలుగురు కానిస్టేబుల్స్‌గా ఎంపిక కావడం మండలానికి గర్వకారణమన్నారు. చక్కగా విధులు నిర్వహించి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని, అధికారుల ప్రశంసలు పొంది ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# సూర్యాపేట బిఎస్పిలో భారీగా చేరికలు

సూర్యాపేట రూరల్, ప్రభాతవార్త:

సూర్యాపేట నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ వట్టే రేణుక యాదవ్ సమక్షంలో దాదాపు 200మందికి పైగా బిఎస్పీ పార్టీ కార్యాలయంలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రేణుక యాదవ్ మాట్లాడుతూ..బహుజన సమాజ్ పార్టీలో ఇలాంటి చేరికలు మునుముందు భారీ స్థాయిలో ఉన్నాయని పార్టీని నమ్ముకుని వచ్చిన వారికి కచ్చితంగా న్యాయం జరిగే తీరుతుందని టిఆర్ఎస్ దొరల పాలననుండి సూర్యాపేట ప్రజలు విముక్తులు కాబోతున్నారని వచ్చే ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో బహుజన సమాజ్ పార్టీ గెలిచి తీరుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రహదారికి మరమ్మత్తులు చేయించిన ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో వర్షాకాలంలో చెరువు నిండి మత్తడి దూకడంతో నాలుగో వార్డులో రహదారి వర్షానికి కొట్టుకుపోవడంతో డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తన సొంత డబ్బులతో రహదారికి మరమ్మత్తులు చేయించారు. శనివారం లింగంపేట వైపు వెళ్తున్న ఆది శ్రీనివాస్ రహదారిని పరిశీలించి, వెంటనే తన సొంత ఖర్చులతో ఆ యొక్క రోడ్డుకు మరమ్మత్తులను చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకుల చొరవతో రహదారికి మరమ్మత్తులు చేయించారు. కాలనీవాసులు రహదారి లేక ఇబ్బందులు ఎదుర్కోగా రహదారికి మరమ్మత్తులు చేయించిన ఆది శ్రీనివాస్‌కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరినేని అంజన్ రావు, ఆవారి రమేష్, ఎల్లా దశరథం, ఆవారి మనోహర్, ముద్దాల తిరుపతి, కోరుట్ల చంద్రయ్య, మిరపల్ల కొమురయ్య, ఏనుగుల పరుశ రాములు, మీరుపాలక కంటయ్య,ఏనుగుల పరుశురాం, పరుశ రాములు, మల్లారపు దేవరాజు, ఎల్లా నరేష్, తొత్తల నాగరాజు, మేకల ప్రవీణ్, మారుపాక రాజు తదితరులున్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఉప్పెర నీరజ చిన్నారి కూతురు అనారోగ్యంతో బాధ పడుతుండగా, వైద్య చికిత్స నిమిత్తం చందుర్తి మండలం ఆనంతపల్లి గ్రామానికి చెందిన అయితం హరీష్ అమూల్య దంపతుల కూతురు హిమాన్వి మొదటి పుట్టిన రోజు సందర్భంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఎస్ఐ సిరిసిల్ల అశోక్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఎస్ఐ సిరిసిల్ల అశోక్ కూడా తనవంతు సహాయంగా 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన దాతలను సర్పంచ్ దుమ్ము అంజయ్య అభినందించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని సర్పంచ్ దుమ్ము అంజయ్య తెలిపారు.

## రామగుండం తొలి మేయర్ కొంకటికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్, రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణకు బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మోహిద్ సన్నీ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సత్కారం చేశారు. స్థానిక కొంకటి లక్ష్మినారాయణ కార్యాలయంలో బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు మోహిద్ సన్నీ ఆధ్వర్యంలో నాయకులు గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆత్మీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన హరీష్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన అక్కనపల్లి హరీష్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కాగా, హరీష్‌ను బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు పసుల రవీందర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పట్టుదలతో చదివితే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ప్రతి యువత పట్టుదలతో చదివి ముందుకు సాగి బాబా సాహేబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుచుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, కార్యదర్శి లింగంపల్లి శ్రీయల్, నాయకులు నేరెళ్ల రాజేందర్, గుడిసె రాజయ్య, అక్కెనపల్లి రాజేందర్, లింగంపల్లి లక్ష్మణ్, గుడిసె దేవయ్య, లింగంపల్లి వెంకట రాజం, లింగంపల్లి చరణ్, నేరెళ్ల బాబు తదితరులున్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విధులటు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ఆదివారం ఈవో కృష్ణ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ అసిస్టెంట్లు చేకుర్తి అశోక్, వంశీ మోహన్‌లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులను సహచర ఉద్యోగులు అభినందించారు.

## దేశ, ధర్మ రక్షణ కోసమే భజరంగ్ దళ్

**- భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ముష్కె సంపత్ యాదవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ, ధర్మ రక్షణ కోసమే భజరంగ్ దళ్ ఉందని భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ముష్కె సంపత్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ సంఘటన కార్యదర్శి ముడపు యాదిరెడ్డి అన్నారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ శోభ యాత్రను నిర్వహించారు. ఈ శౌర్య యాత్ర శివాజీ నగర్, లక్ష్మినగర్, కల్యాణ్ నగర్ మీదుగా రాజస్థాన్ భవన్ వరకు జరిగింది. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిర నిర్మాణం కోసం ఏర్పాటైన భజరంగ్ దళ్ ఆ లక్ష్యం నెరవేరినందున ప్రస్తుత పరిస్థితుల్లో చట్ట పరిధిలో ఉంటూ దేశ వ్యతిరేక శక్తులతో పోరాడి ధర్మ విజయం సాధించాలని, ధర్మ రక్షణ కోసమే భజరంగ్ దళ్ పాటు పడాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, భజరంగ్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు మూడం సురేందర్, నగర కార్యదర్శి మేడగోని రవీందర్, గిరిదార్ లాల్ రాటి, కొండపర్తి లింగన్న, గోషిక శ్రీనివాస్, మునుకుంట్ల శ్రీనివాస్, అడిగొజ్జుల రాజు, శివ సట్లపల్లి, అనీరుద్, దేవీ లక్ష్మయ్య, శ్రీనివాస్, అనిల్, రమేష్, సంతోష్, వెంకటేష్ తదితరులున్నారు.

## గృహలక్ష్మి పత్రాల పంపిణి చేసిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాదాపూర్ గ్రామస్తులకు (50 మందికి) గృహలక్ష్మి లబ్దిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు గృహలక్ష్మి పత్రాలను అదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ప్రజల సంక్షేమం కొరాకు అనేక పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. ఇటివల పట్టణంలో మంత్రి హరీష్‌రావు 100 పడకల ప్రభుత్వ అస్పత్రిని ప్రారంభించన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో అరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. 2018 లోపు పీఎఫ్ ఉన్న వారికి బీడీ పెన్షన్ అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీ చెపూరి కృష్ణారెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వర అలయం వద్ద జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1990,91 సంవత్సర 10వ,తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భూపతి, లక్ష్మపతి, శంకర్ హమీద్, గంగాధర్, సుధకార్, ముస్తాక్ పూర్వవిద్యార్థులు సన్మానించారు. పూర్వవిద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మిత్రులు ఆనందంగా గడిపారు. కగా పేద విద్యార్థులకు అర్థిక సహాయం అందించాలని తీర్మానించుకున్నారు. ఈకార్యక్రమంలో సురేష్, నరేంధర్, మహేష్, ప్రభాకర్, శ్రీనివాస్, సురేంధర్, రాజు. పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ అ ర్బన్ మండలం సంకేపల్లి గ్రామా నికి చెందిన కాచం ప్రభాకర్ అనే వ్యక్తి ఈ నెల 1న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆదివారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు పరామర్శించారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఆయన వెంట నాయకులు చింతపల్లి వేణుగోపాల్ రావు, బుచ్చయ్య, రెడ్డవేణ పర్శ రాములు, జింక శ్రీధర్, బండారి శ్రీనివాస్, నాగుల రాము తదితరులున్నారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

## -ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం

## -దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారిమల్ల అంజయ్య, జల్లెల అంజయ్య, జల్లెల ఆంజనేయులు, పులిజల వెంకటయ్యతోపాటు పలువురు తెలుగుపల్లి తండాకు చెందిన 30 మంది పట్టణంలో క్యాంపు కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో వీరంతా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సాదరంగా తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ మండల కార్యదర్శి చాట్ల రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మాదనబోయిన మల్లయ్య, మైనంపల్లి ప్రవీణ్, బయ్య పెద్దయ్యా, ఏశామోని లింగయ్య, నూనె గోపాల్, నిరంజన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పథకాలుగానే మిగిలిపోతున్న సంక్షేమ పథకాలు

## : టిఎస్‌యు కొండేటి మురళీధర్

తిప్పర్తి, అక్టోబర్08, ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బిసిబంధు, మైనార్టీ బంధు గృహలక్ష్మి,డబుల్‌బెడ్ రూమ్ పథకాలను బిఆర్ఎస్ పార్టీలో ఆర్థికంగా స్థిరపడినవారికి ఇవ్వటం హేయమైన చర్య అని అన్నారు. సంక్షమ పథకాలను పేదలకు అందరికి వర్తింపజేయాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిప్పర్తిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు మొత్తం బిఆర్ఎస్ పార్టీలోని ఆర్థికంగా స్థిరపడిన వారికే వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని పార్టీలకు అతీతంగా గ్రామంలో ఉన్న పేదల బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని నిరుపేదలకు ఎంపిక చేసేవారిని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంటెద్దుపోకడగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిజమైనలబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని అందుకే బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక




విధానాల పైన దళితులు, బిసిలు, మైనార్టీలు, పేదలు అందరు ఉద్యమించి, వచ్చేఎన్నికల్లో ప్రభుత్వానికి కనువిప్పుకలిగే విధంగా చేయాలని, అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోతే 2023 డిసెంబర్‌లో జరగనున్న ఎన్నికలలో తగుమూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జయచందన్, మహమ్మద్ సోహెల్ జిల్లా సంపత్, రాజేష్, నాగరాజు, సతీష్ రవీందర్, జానయ్య, ఉపేదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కేతావత్ లాలు నాయక్ ఆర్థిక సహాయం

దేవరకొండ, ప్రభాతవార్త :

ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ న్యాయమైన డిమాండ్లతో గత 14రోజులు నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు సంఘీభావం తెలిపి వారికి మధ్యాహ్న భోజన సదుపాయంతో పాటు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మీకు ఎల్లప్పుడు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పగిళ్ల సాగర్, మాజీ కౌన్సిలర్ వలసాని వెంకన్న, దేవరకొండ మండల యువమోర్చ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజి, బీజేవైఎం అసెంబ్లీ



సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి, గడ్డం అంజి, బొల్లిగొర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి పట్టణంలో శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కొండపైన బీసీ కమ్యూనిటీ హాల్‌ను ఆ దేవాలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు శైలజ జగన్‌చారి ఆదివారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ కమ్యూనిటీ హాల్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నిధులచే రూ.10లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరిప్రసాద్, వేణుగోపాల స్వామి, టెంపుల్ ఛైర్మన్ కాశగోని యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదేపెల్లి శ్రీదేవి నిరంజన్, పంచాయతీరాజ్ ఏఈ జీవన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభకు తరలివెళ్లిన ముదిరాజ్ సోదరులు

పెద్దవూర, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

పిలిస్తే కాదు తెలిస్తే రావాలి అనే నినాదంతో నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రం నుంచి ఆదివారం హైద్రాబాద్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభకు దాదాపుగా వందమందికి పైగా ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు ముదిరాజుల ఐక్యతను చాటేం దుకు ఒక్కటిగా కలిసి ముదిరాజు సోదరులు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జోగు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ పెద్దవూర మండల అధ్యక్షుడు ఈద వెంకటేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మండల నాయకులు దుగ్యాల వెంకన్నముదిరాజ్, చింతకాయల అయ్యన్నముదిరాజ్, బాలా అంజి ముదిరాజ్, జోగు కోటేష్‌ముదిరాజ్, గుండెబోయిన కాశయ్యముదిరాజ్, తుటిపల్లి శివముదిరాజ్, రాశిక శివముదిరాజ్, బుడిగ రాములుముదిరాజ్, ఇద్దయ్య ముదిరాజ్, ఇతర ముదిరాజ్ కుల సభ్యులు అధిక సంఖ్యలో సభకు బయలుదేరారు.



నల్లగొండ వార్త

# మానవత్వం చాటుకున్న జెడ్పిటిసి

## పెరాలసిస్‌తో బాధపడుతున్న యువకుడికి ఆర్థిక సాయం

తిప్పర్తి, అక్టోబర్08, ప్రభాతవార్త:



అపద్బాంధవుడు...జనహృదయ నేత జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. కాశీవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ మౌలానా కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న సమయంలో నాయకుల సహకారంతో 10వేలు ఆర్థికసాయం అందజేశారు. మైనార్టీలకు ఎప్పుడు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్య క్రమంలో గ్రామముఖ్య నాయకులు గ్రామ సర్పంచ్ హుస్సేన్ బి రంజాన్ మాజీ కోఅప్షన్ సభ్యులు అబ్దుల్ రహీం, పార్టీ కోశాధికారి ఎస్‌కె.కరీం, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ కలీమ్, ప్రధాన కార్యదర్శి కమల్, మండల నాయకులు బషీర్,లతీఫ్, ఖాసీం, నజీర్, అలీ, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# శౌర్య జాగరయాత్రకు వెళ్ళిన నాయకులు

చింతపల్లి, ప్రభాతవార్త :



విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ షష్ఠయ్యబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన యాత్రకు చింతపల్లి మండల కేంద్రం నుండి విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు తరలివెళ్ళారు. దేశంలోని యువత చెడు మార్గాల వైపు వెళ్ళకుండా మంచి మార్గంలో నడవాలని జాగృతి పరిచేందుకు ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అయోధ్యలోని రామమందిరం నిర్మాణంలో హిందువుల భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మండల బీజేపీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్, బజరంగ్‌దళ్ కన్వీనర్ సోమరాజు ప్రదీప్‌కుమార్, కో.కన్వీనర్ అభినవ్, పాలకూర్ల రాజు, కడారి కృష్ణ, కంచుకట్ల వినోద్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో కేంద్ర బలగాల కవాత్

దేవరకొండ, ప్రభాతవార్త :



రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా దేవరకొండ పట్టణంలో మంగళవారం స్థానిక డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు పలు వీధుల్లో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భగా డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలీసులు భద్రత కల్పిస్తారని తెలిపారు. ప్రజలలో ఆలోచన కల్పించే ఉద్దేశ్యంతో కవాత్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసాన్ని నేర్పించాలి

చిట్యాల, అక్టోబర్08, ప్రభాతవార్త: విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాస విద్యను గురువులు నేర్పించాల్సిన అవసరం ఉందని ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమములో ఆయన పాల్గొని మాట్లాడారు. విజ్ఞానంతోపాటు విద్యార్థులకు వినయం నేర్పించాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ పవిత్రమైనటువంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు అదృష్ట వంతులని అన్నారు. విద్యార్థులను సత్ప్రవర్తన కలిగిన భావి పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ట్రస్మా అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ అధ్యక్షత వహించగా జిల్లా శాఖ అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, మండల విద్యాధికారి నరసింహ, డివిజన్ అధ్యక్షులు అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, ఎండి ఫయాసుద్దీన్, నాయకులు పోలోజు నాగేందర్, నాయకులు ఎన్ఎఫ్ సుందర్‌రాజ్, గట్టు అలె గ్జాండర్‌రెడ్డి, శంకర్, శ్రీధర్, జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, గడ్డం విశ్వనాథ్, ఆనంద్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.





# దేవాలయాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే చిరుమర్తి





చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దేవాలయాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నూతన ధర్మకర్తలుగా బొంతల రామకృష్ణారెడ్డి, ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, బొద్దుపల్లి శ్రీను, బుట్టి వెంకటేష్, కూరాకుల పుష్ప, ఎగ్గే లింగస్వామి,అనుమోజు వెంక టేశ్వర్లు, గోలి శంకరయ్య, మేడి శేఖర్, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, మహాంకాళి నరసింహ, నాతి వెంకటేష్, బైకాని ముత్తయ్య, వరికుప్పల రవిల చేత దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ వెంకటలక్ష్మి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ ఎన్నిక నిర్వహించగా ధర్మకర్తలు నూతన చైర్మన్‌గా బొంతల రామకృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మన్ రామకృష్ణారెడ్డితో పాటు ధర్మకర్తలను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి, పూలదండలు వేసి, నియామక పత్రాలను అందజేశారు. అనంతరం చైర్మన్‌గా ఎన్నికైన రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆలయ పురోహితుడు వల్లూరి లక్ష్మీ నరసింహమూర్తి శర్మ ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం పాలక మండలి సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఆయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, రాచకొండ క్రిష్ణయ్య, జనగాం నరసింహగౌడ్, మర్ల రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, వార్డు సభ్యులు నాతి మంజుల శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, చిర్రగోని రవి, బైకాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

## -రూ 25 వేల ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త: చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన అనగంటి నర్సింహ, ఐతరాజు పార్వతమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆ గ్రామంలో మృతుల కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగా హాజరై మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గంగాపురం నర్సింహగౌడ్, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి గాయాలవ్వగా ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి ఆయన ఇంటికి వెళ్లి నర్సింహను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 25 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి శివకుమార్, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్, నాయకులు కర్నాటి ఉప్పల్ వెంకట్ రెడ్డి, మారగోని శివ శంకర్‌రెడ్డి, కొయగూర నర్సింహ, బాతరాజు రవీందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను పరామర్శించిన పలు విద్యార్థి సంఘాల నాయకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త: బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు గత రెండు మూడు రోజుల నుండి ప్రతి రోజు ఐదు నుండి పది విద్యార్థులు రోజు కళ్ళు తిరిగి కిందపడి శ్వాసతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను అక్కడ ఉన్నటువంటి వాచ్‌మెన్ పిల్లలను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఫ్, పిడిఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఎస్, ఏబీవీపీ, నాయకులు, అల్లి సాగర్, రెడ్డి చరణ్, శ్రీకాంత్, ప్రసాద్, వెంకటేష్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరమరాశించి పై అధికారులకు సమాచారం ఇస్తూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ వారి సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు పోచంపల్లి హరీష్, శనిగారపు శ్రావణ, పశువులేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలతో నిరసన

చిట్యాల, అక్టోబర్08, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నోటీసు అందజేసిన ప్రభుత్వ స్పందించి చర్చలకు పిలిచి సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులను నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారాబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ డిమాండ్లను పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఈనెల 10వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సన్నద్ధం కావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకుంటే కార్మికులు రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రుద్రవరం నరసింహ, పాల లక్ష్మయ్య, జడల నరసింహ, బాకీ అండాలు, జిట్ట మనమ్మ, జిట్ట వెంకన్న, బొడ్డు యాదయ్య, పోలే సైదులు, మేడి శోభ, పోకల ముత్తయ్య, మేడి శేఖర్, రుద్రవరం అండాలు, గోలి ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కేతేపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త:



ఆదివారం ఉదయం 8 గంటలకు ఫిర్యాదగు ఏర్పుల మల్లయ్య తండ్రి కీ.శే. గురువయ్య వయస్సు 60 సంవత్సరాలు కులం యాదవ్, భీమారం గ్రామం తేది 05.09.2023 ఉదయం 9 గంటలకు తన యొక్క చిన్న కొడుకైన ఏర్పుల మహేష్, వయస్సు 24 గతకొన్ని నెలలుగా ఎలాంటి పని చేయకుండా తాగుడుకి బానిసై జల్సాలు చేస్తుండగా ఇట్టి విషయం గురించి భార్య జానమ్మ మందలించగా అదే రోజు రాత్రి సుమారు 10.30ని.ల సమయంలో స్నైకర్ అనే పురుగుల మందు తాగి, ఆత్మహత్య ప్రయత్నం చేయగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి11.39కి చనిపోయినాడు.ఇట్టి విషయంలో ఎవ్వరికి అనుమానం లేదు.

# కేతేపల్లిలో కాంగ్రెస్ ప్రచారం

కేతేపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త:



సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను కేతేపల్లిలో కాంగ్రెస్ మహిళా జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం చేసి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, జిల్లా కార్యదర్శి బండగొర్ల సుజాత, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# గృహ లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల





చౌటుప్పల్, అక్టోబర్ 8 పభాతవార్త

నాటి తెలంగాణ ఉద్యమ నాయకుడు నేటి తెలంగాణకు సిఎంగా ఉండటం తమ అదృష్టమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గృహ లక్ష్మీ లబ్ధిదారులకు గృహ మంజూరు ఉత్తర్వుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నాటి హామీలను అమలు చేస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఆడ పడుచులకు సిఎం కేసిఆర్, కేటిఆర్‌లు తోబుట్టువుగా వుంటూ వారి సంక్షేమానికి అనేక రకాల సంక్షేమ పథకాలను దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టన విధంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిం దన్నారు. రాష్ట్రంలో కూడు, గూడూ, విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత ఉప ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాల్లో భాగంగా గిరిజన ఆశ్రమ పాఠశాలను సాధించుకున్నామని, చౌటుప్పల్‌కు వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయించుకోవడంతో పాటు శర వేగంగా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను ముందుకు సాగుతున్నాయన్నారు. రైతు బంధు, బీమా పథకాల మాధిరిగానే గృహ లక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియ అన్నారు. ఇంటి స్థలం ఉండి ఇండ్లు లేని ప్రతి మహిళకు ఇల్లు కట్టించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. గత 4 ఏళ్లల్లో జరుగని అభివృద్ధిని గత ఏడాది కాలంలో సుమారు రూ.570 కోట్ల నిధులను మంజూరు చేయించుకుని గ్రామాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను మంజూరు చేయించుకుని మరింత ప్రగతి సాధించేలా బిఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే పర్యటన

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి మండలంలో దేవరకొండ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ సోమవారం పర్యటించారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి, ధైర్యాపూరితండ, ఘడియ గౌరారం పలు గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు చింతపల్లి మండల బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, క్రిష్ణరాంపల్లి సర్పంచ్ దొంతం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇట్టి అభివృద్ధి కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి





## రూపురేఖలు మారిన తండాలు

## దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

డిండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

సీఎం కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్‌ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం డిండి మండలం దాసరినేమిలిపూర్ తండాకు,దాసరినేమిలిపూర్ గ్రామానికి చెందిన 60మంది,కందుకూరు గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే తండాల రూపురేఖలు మారాయన్నారు. రాష్ట్రంలోని గిరిజన తండాల తలరాతలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నాటి పాలకులు, రాజకీయ పార్టీలు గిరిజనులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూసారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు కాగానే సీఎం కేసీఆర్ గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించి వారి ఆత్మ గౌరవాలను రెట్టింపు చేశారు.మా తండాల్లో మా రాజ్యం అన్న నినాదాన్ని నిజం చేసి చూపించిన సీఎం కేసీఆర్‌కు గిరిజనులంతా రుణపడి ఉంటారన్నారు.గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంచడంతో విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయి అని తెలిపారు.పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని ఆదివాసీలు, గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు ఎస్టీల వర్గీకరణల పేరుతో కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఏనాడు పెదవి విప్పని ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మాయ మాటలు చెబుతూ ఓట్లు దండుకునేందుకు వస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి తాము అధికారంలో రాగానే వ్యవసాయ రంగానికి కేవలం మూడు గంటల కరెంట్ సరఫరా చేస్తామని చెబుతున్నారన్నారన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మించేందుకు వస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజలు తిప్పి కొట్టాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, బిఆర్‌ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, అవిరినేని గోపాల్‌రావు, గొడుగు వెంకటయ్య, రాఘవాచారి పిఎసిఎస్ చైర్మన్లు మాధవరం శ్రీనివాసరావు, నాగార్జునరెడ్డి, భగవంతరావు,ఎంపీటీసీ ఉప్పుగంటి శ్రీదేవిప్రశాంత్‌రావు,సర్పంచి బొజ్జ అలివేలునర్సింహా, రాంరెడ్డి, బొడ్డుపల్లి సంజీవ, సూరి, నరేందర్ బొజ్జ రాజేందర్, కాలం జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

## -జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట రూరల్, ప్రభాతవార్త:

యువత స్వశక్తితో ఎదగాలని, వ్యాపార రంగంలో విస్తారమైన అవకాశాలు వున్నాయని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఖమ్మం రోడ్ పెట్రోల్ బంక్ సమీపంలో బ్లూమూన్ ఫర్నిచర్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట జిల్లా కేంద్రం అభివృద్ధి చెందిందని ఫర్నిచర్ దుకాణాలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం యజమాని షేక్ మహ్మద్ మాట్లాడుతూ..తమ స్వంత ఫ్యాక్టరీలో సోఫాలు, డ్రెస్సింగ్ టేబుల్స్ చ డబుల్‌కాట్, సింగిల్ కాట్ బెడ్స్, పురుపులు,,పిల్లోలు తయారు చేస్తామని, నాణ్యమైన ఫర్నిచర్ మార్కెట్ కంటే తక్కువ ధరకే లభిస్తాయని షోరూం నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు జ్యోతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్ఓసి

## దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

డిండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్ఓసి అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్‌ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ లో గుండ్లపల్లి(డిండి )మండలం బొగ్గులదోన గ్రామానికి చెందిన ఇరగదిండ్ల ఆంజనేయులు గుండె సంబంధిత వ్యాధితో జాయిన్ అవ్వగా సిఎంఆర్‌ఎఫ్ ఎల్ఓసి కోసం బొగ్గులదోన గ్రామ సర్పంచి తండు కవిత చంద్రయ్యగౌడ్‌కు సమాచారం చేరవేయగా వెంటనే స్పందించిన సర్పంచ్ గౌరవ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ ముఖ్యమంత్రి సహాయనిధికి మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇరగదిండ్ల ఆంజనేయులుకి చికిత్స నిమిత్తం మంజూరు అయిన రూ.2.5లక్షల విలువగల ఎల్ఓసి కాపీను బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్ఓసి అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచి తండు చంద్రయ్య,తండు వెంకటయ్య, నారోజు వెంకటేశ్వర్లు, నారోజు పురుషోత్తం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి విజయం ఖాయం

## .....బిజెపి మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్

మర్రిగూడ,8అక్టోబర్,ప్రభాతవార్త:


మునుగోడునుండే రాజగోపాల్డ్డి పోటీ చేయనున్నారని,మునుగోడు నియోజకవర్గంలో బిజెపి గెలుపుఖాయంఅని మర్రిగూడ బిజెపి మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంనుండే మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి అభ్యర్థిగా పోటీ చేయనున్నారని, రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారాలు పూర్తి స్థాయిలో ఖండిస్తున్నామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దుష్ప్రచారాలను నమ్మ వద్దని అన్నారు.రానున్న ఎన్నికల్లో మునుగోడులో బిజెపి విజయ కతనం ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య,మర్రిగూడెం మండలం మాజి ఎంపిటిసి వెంకటం పేట బాలయ్య, సిలివేరు వెంకటేష్,బోయపల్లి శ్రీరాములు,జమ్ముల వెంకటేష్‌గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, మామిడి పరశురాంగౌడ్, గోపిశెట్టి వెంకటేష్,పాల్గొన్నారు.



# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఆలేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో సహకార సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పార్మర్ ఆగ్రో మార్ట్ భవనంను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రైతులే రాజవుతున్నారని, ప్రపంచ రాష్ట్రంలో సహకార సంఘాలు వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను అత్యధిక మెజార్జితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,



డైరెక్టర్లు గవ్వల నర్సింహులు, కుశ్ల సిద్దులు, బిసు కృష్ణం రాజు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ల మల్లేష్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా పోటీలో ఉంటున్న ,ప్రాణం పోయిన వెనకడుగు వేసేది లేదు

**ఎన్నికలకు సంసిద్ధులు కావాలి**

**అదిరింపులకు బెదిరింపులకు భయపడేది లేదు**

**నల్లగొండ నియోజకవర్గంలో సకలజనుల జెండా ఎగురవేస్తా**



**ప్రభాతవార్త : నల్లగొండ**

త్వరలో ఎన్నికల నోటీఫికేషన్ రానున్న సందర్భంగా ఎన్నికల కోసం సంసిద్ధులు కావాలని కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కనగల్ మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ కనగల్ మండలానికి సంబంధించిన 50 బూతులకు సంబంధించిన 2000 మందితో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు పలువురు పాల్గొన్నారు. కనగల్ బ్రిడ్జి సమీపం నుండి వందలాది మంది ముఖ్య కార్యకర్తలు బైక్‌లపై వచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నేతలు నాపై అనేక రకమైన అబద్దాల ప్రచారాలు చేస్తున్నారని వాటిని ఎవరు న మ్మవద్దని కార్యకర్తలను కోరారు. 70 ఏళ్లుగా నల్లగొండ ని యోజ కవ ర్గాన్ని ఒకే సావ రాజిక వర్గం తమ గుప్పిట్లో పెట్టుకుందని నూతన సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఏలాంటి అదిరింపులకు బెదిరింపులకు భయపడేది లేదని బరాబర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి అనుచరులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన వాటిని అధిగమించి ప్రే మా భిమానాలతో ఇక్కడికి వచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లి రామరాజు సకలజనుల సబ్బండ వర్గాల వ్యక్తిగా ముందుకు సాగుతాడు అన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీకి సంబంధించిన వారి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు ప్రలోభాలకు గురిచేసే ప్రమాదం ఉంటుందని ఏలాంటి వాటికి తలొగ్గద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్ని వేధింపులకు పాల్పడిన ఆఖరికి జైజైలుకు పంపిన వెనక్కి తగ్గేది లేదన్నారు. ముఖ్య కార్యకర్తలంతా సమన్వయంతో సర్దుబాటు చేసుకోని ఓట్లను రాబట్టుకోవడానికి అందరు నిర్విరామంగా కృషి చేయాలని కోరారు. త్వరలోనే మన గుర్తును మీ ముందుకు తీసుకవస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగల్ మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వివిధ గ్రామాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయంగా ప్రగతి యువజన సంఘం

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ 11వ వార్డులో 15లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రగతి యువజన సంఘ భవనాన్ని కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం ఆధ్వర్యంలో శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రగతి యువజన సంఘం మారుమోగాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువజన సంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ చైర్మన్‌శ్రీ బాత్క లింగస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, ప్రగతి యువజన సంఘం అధ్యక్షుడు ఎలగందుల నరసింహ, సూరపల్లి రమేష్, తడకక రమేష్, అంకం పాండురంగం, సోమవారపు లక్ష్మీనారాయణ, భోగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడుతూ బీర్ల ఐలయ్య మహిళల ఘన స్వాగతం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి ఆదివారం వచ్చిన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యకు మహిళలు బతుకమ్మ ఆడుతూ ఘన స్వాగతం పలికారు. రాజాపేట అతిథి గృహంలో పలు గ్రామాల నుంచి మహిళలు వివిధ పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా పార్టీలో చేరబోయే మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బతుకమ్మ పాడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అధికంగా మహిళలకు ప్రాధాన్యతిస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం మాటలకే పరిమితమైందని అన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల న డుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతకి డ్రైవింగ్ లైసెన్స్‌లను అందజేత

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



భూదాన్ పోచంపల్లి పట్టణంలోని యువతకు స్వంత నిధులు వెచ్చించి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను స్థానిక పోచంపల్లి పట్టణంలోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్లఓ 760 మందికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత 2000 పెట్టి లైసెన్స్ తీసుకోవాలంటే వారి ఆర్థిక పరిస్థితులకు ఇబ్బంది ఉండొచ్చు ఎందుకనగా వారు చదువుకోవడానికే డబ్బులు ఖర్చవుతుంటాయి కాబట్టి అని, అదేవిధంగా రోడ్డుపై వెళ్తూ ఉంటే ఏదైనా జరగరాని సంఘటన జరిగిన మనం ఎదటి వాహనంకు ఢీ కొట్టిన లైసెన్సు లేనిచో ఇన్సూరెన్స్ రాదు కాబట్టి ముఖ్యంగా లైసెన్సు అవసరం ఎంతైనా ఉందని, యువత మీద వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని, కాబట్టి ఈ లైసెన్స్ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, లైసెన్స్ లేకపోతే రోడ్డుపై వెళ్తుంటే ట్రాఫిక్ పోలీస్ వారు ఆపి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే చాలాన్ వేయడం జరుగుతుందని, అదే లైసెన్స్ ఉంటే ఆ బారిన పడకుండా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు.

# ఆలయ ఆవరణలో రావి మొక్కను నాటిన అర్చక స్వాములు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని మహిమగల అతి పురాతన సకల దేవత నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆవరణలో ఆలయ అర్చక స్వాములు చలి వేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేప చెట్టు పక్కన రావి మొక్కను నాటారు. వేప, రావి చెట్ల విశిష్టతను ఆయన వివరించారు. వేప, రావి చెట్టకు పూజలు చేస్తే కలిగే ప్రయోజనాన్ని తెలిపారు. విశేష కార్యక్రమాల సమయంలో ఈ రెండింటికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు.

# హిందువులంతా అయోధ్య రామున్ని దర్శించుకోవాలి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

హిందువులంతా అయోధ్య శ్రీరామున్ని దర్శించుకోవాలని విహెచ్పి ప్రతినిధులు పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అదివారం మిర్యాలగూడ పట్టణంలోని శౌర్యజాగరణ యాత్ర చేపట్టారు. వీహెచ్పి, భజరంగ్‌దళ్‌ల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భజనలు, కోలాటాలతో పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ పెద్దలు మాట్లాడుతూ జనవరి 22న అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట ద్వారా సంస్థ లక్ష్యం పూర్తవుతుందన్నారు. ప్రతి వ్యక్తి అయోధ్య రామున్ని ధర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ కార్యకర్తలు, ఉప్పల శ్రీనివాస్, ప్రముఖ వాస్తు సిద్ధాంతి, జ్ఞానరత్న అవార్డు గ్రహీత మామిడి సత్యనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడను జిల్లా చేసేంత వరకు పోరాటం చేయాలి

### -8వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు సమరశీల ఉద్యమాల ద్వారానే సాధ్యమని టిటిఎఫ్ కన్వీనర్ కస్తూర ప్రభాకర్, బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అహ్మద్ మునీర్‌షరీఫ్‌లు అన్నారు. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు అదివారం 8వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీలా మోహన్‌రావు, ప్రధానకార్యదర్శి ప్రసాద్‌రావు, ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు మాణిక్యం, బిజెపి నాయకులు పులి విద్యాసాగర్, విజయ్‌నాయక్, నాగిరెడ్డి, సుబ్రమణ్యం, నాగరాజు, సీతారాంరెడ్డి, నరేష్, రమేష్‌లు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగినరీతిలో మిర్యాలగూడ జిల్లా సాధన ఉద్యమం కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, దశరథనాయక్, జయరాజు, పోగుల సందీప్, అమర్‌అలీ, శ్రీను, గౌరు శ్రీనివాస్, జోసెఫ్ తదిరతులు పాల్గొన్నారు.



# ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపు మైదానంలో ఈనెల 10న ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. అదివారం క్యాంపులోని రాజీవ్‌స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు. అయన వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లమోతు సిద్ధార్థ, చైతన్య, వింజం శ్రీధర్‌లున్నారు.

# హలో ముదిరాజ్ చలో హైదరాబాద్

తుర్కపల్లి ప్రభాతవార్త:



ముదిరాజులు చేపట్టిన ఆత్మగౌరవ సభకు తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల ము దిరా జులు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సమావేశం ఏర్పాటు చేసి హైదరాబాద్ బయ లుదేరి వెళ్ళారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ..ముదిరాజులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు, ముదిరాజులు రాజకీయంగా ఎదుగుదలకు కృషికి ఈ యొక్క ఆత్మగౌరవ సభ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజులు పసుపుల కరుణాకర్, బోయినీ సత్తయ్య, బొల్లారం జగదీష్, సాయిలు, ఎర్ర నవీన్, బోయినీ కిరణ్, మండల ముదిరాజులు కలిసి వెళ్లారు.

# విద్యుత్‌షాక్‌తో యువ రైతు మృతి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో యువ రైతు వంగాల అనిల్‌రెడ్డి(37) మృతి చెందిన సంఘటన అదివారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు కథనం మేరకు ఇం టికి సమీపంలోని వ్యవసాయ పొల ంలో మోటార్ పనిచ ేయక పోవడంతో మం ్మత ులు చేసేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య గౌతమి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నర్సి ంహులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలున్నారు.

# రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మధుసూదన్

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన రేపాల మధుసూధన్ ఎన్ని కయా ్యరు. అదివారం పట్టణంలోని స్థా నిక ఎమ్మెల్యే క్యాంపు కాం ్యాల య ంలో రేపాల మ ధుసూధన్‌ను ఎమ్మెల్యే భా స్కర్‌రావు, తెల ంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్ల గొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసియా ఖండంలోనే రైస్ మిల్లులకు ప్రసిద్ధిగాంచిన మిర్యాలగూడలో పరిశ్రమ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), గార్లపాటి ధనమల్లయ్య, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, గార్లపాటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

త్రిపురారం,8అక్టోబర్,ప్రభాతవార్త:



రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.అదేవిదంగా మండలంలోని పలు గ్రామాలనుండి భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు ,పార్టీశ్రేణులు, అభిమానులు పార్టీ చేతబూని జైకాంగ్రెస్,జై జానా,జయవీర్‌రెడ్డి నాయత్వం వర్థిల్లాలి అంటూ నినదిస్తూ మండల కేంద్రంలో చేపట్టిన భారీ ర్యాలిని ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలు జెండా ఊపి ప్రారంభించారు.అంతకుముందు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పిబి రవి , గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడినడ, పిబి శ్రీనివాస్, చిలుముల శీను,అమరేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సే న్,పద్మ,బాలకృష్ణ,వెంకట్రామ్ నాయక్, పలువురు స ర్ప ంచ్ లు, ఎంపిటిసిలు,తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి బిఎల్‌ఆర్ ఆభయహస్తం

వేములపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పుట్టల మల్లయ్య గత కొంతకాలంగా అనా రోగ్యంతో నడవలేక మంచంలో పడు కొని బాధపడుతున్నారు. ఏ పనిచేయలేని స్థితిలో కుటుంబ పోష ణకు ఇబ్బంది పడుతున్న వి షయం తెలుసుకున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్ ్ట పక్షనేత బిఎల్‌ఆర్ మల్య్య కుటుంబ పోషణకు నెలరోజులకు సరిపడా కిరాణం సామాగ్రి, బియ్యం అందించడం జరిగింది. ఈ కార ్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్ ్ట వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు పుట్టల శ్రీనివాస్, వేములపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పుట్టల పెద్దవెంకన్న, మండల యూత్ నాయకులు మాతంగి చంటి, మండల కాంగ్రెస్ నాయకులు పగడాల వెంకన్న, పెద్దపంగా రాము, పగడాల శ్రీను, పగడాల సుధాకర్, పుట్టల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హోంగార్డ్ మృతి..రూ.20వేల అర్థిక సహాయం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

గుండెపోటుతో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన హోంగార్డ్ వెంకటేశ్వర్లు మృతి చెందారు. జిల్లా ఎస్‌పి అపూర్వరరావు అదేశాలసారం నల్లగొండ అర్‌ఐ నాసికర్ల నరేష్ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం 20వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ హోంగార్డ్ ఇంచార్జి, హెడ్‌కానిస్టేబుల్ రాంబాబు, మిర్యాలగూడ సబ్ డివిజన్ అధ్యక్షులు కోడిరెక్క కిరణ్‌కుమార్, నర్సి ంహ, కొండల్, గోపి, మధు, రమణ, హతిరామ్, వనం వెంకట్, అక్రమ్‌లు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. అనితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



# ఆశా వర్కర్లకు 18 వేలు ఫిక్స్ వేతనం ఇవ్వాలి: నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



ఆశా వర్కర్లకు పిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరుగుతున్న ఆశా వర్కర్ల సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, అర్బన్ ప్రాంతంలో గర్భిణీ స్త్రీల మొదటి నెల నుండి డెవలరీ అయ్యే వరకు బాద్యతగా పనిలోకి వచ్చిన ఆశా వర్కర్లు ఈరోజు ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి పనిని టీబీ జబ్బు, లెప్రసీ, సుగర్, బీపీ ఇతర అన్ని జబ్బులకు పరీక్షలు చేయించి మందులు ఇచ్చి సర్వీస్ చేస్తున్నారని, గతంలో గర్భిణీ స్త్రీలు వరకే పని చేసి ఉదయం నుండి రాత్రి వరకు సమయం సందర్భం లేకుండా పనిచేస్తూ వత్తిడికి గురౌతున్నారని ఆయన వాపోయారు. ఆశా వర్కర్ల బారాన్ని దృష్టిలో పెట్టుకొని పిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని, పీఎఫ్ ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెన్ పిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని, నెమ్మాది డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, రమణ, త్రివేణి, మణెమ్మ, లలిత, మంగ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మొకాళ్లపై ప్రదక్షణ

మునగాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రాబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామ ఆలయం చుట్టు మొకాళ్లపై ఆదివారం మొకాళ్లపై ప్రదక్షణ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు గ్రామస్తులు మహిళలు యువతతో కలిసి గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తదుపరి బారీ ర్యాలీగా గ్రామంలో ఉన్న ఆలయం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై జగన్ సర్కార్ అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమైన చర్య అని, దాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎటువంటి ఆదారాలు లేకుండా 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపుతో అక్రమ కేసులు పెట్టి, 30 రోజులుగా జైల్లో బందించటం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖుని చెయ్యటమేనన్నారు. చంద్రబాబు అరెస్టుతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయని, సంఘీబావం తెలియజేస్తున్నారని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని తమకు ప్రగాడ విశ్వాసం ఉందని అన్నారు. అందుకే తమ గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో మోకాళ్లతో నడిచి అక్రమ కేసులపై నిరసన తెలుపుతూ, చంద్రబాబుకు తమ సంఘీబావం తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు ముత్తినేని సైదేశ్వర రావు, నంబూరి సూర్యం, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉన్నం హనుమంతరావు, చిలుకూరు మండల అద్యక్షులు సాతులూరు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి

మునగాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



కోదాడ నియోజకవర్గం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగర రమేష్ అన్నారు. మండల పరిదిలోని వెంకటరాంపురం నేలమరి గణపవరం తిమ్మారెడ్డిగూడెం కొక్కిరేణి గ్రామాల్లో టీఆర్ఎస్ పార్టీ వార్డు కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల టీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు తొగర్ రమేష్, రైతు సమన్వయ సమితి అద్యక్షులు సుంకర అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసిన వార్డు కమిటీలు సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల తాడ్వాయి, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగర్ సీతారాములు, సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పుల యుగందర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాద్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి, సర్పంచ్లు దొంగరి రామా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదం చేయండి

## -కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

మోత్కూరు ప్రభాతవార్త:



అక్టోబర్ 11,12 తేదీలలో మోత్కూర్‌లో జరిగే సిపిఎం ప్రాంతీయ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూర్ మండల కేంద్రంలో సిపిఎం శిక్షణ తరగతులు నిర్వహించే ఫంక్షన్ హాల్ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మా ట్లాడు తూ..కే కంద్రంలో, రాష్ట్రంలో అధికాం ంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రజలపై నిత్యవసర ధరలు పెంచుతూ భారాలు వేస్తున్నారని, పెట్రోల్ డీజిల్ పైన కేంద్ర, రాష్ట్రాలు 72శాతం పన్ను వసూలు చేస్తూ దోపిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకే దేశం పన్ను అని చెప్తున్న బీజేపి పెట్రోల్, డీజిల్‌ని మాత్రం జిఎస్టి పరిధిలో చేర్చడం లేదని విమర్శించారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించాలని, ప్రజా సమస్యలపై భవిశ్యత్ పోరాటాలు నిర్వహించడం కోసం ప్రభుత్వ విధానాలను తెలియజేయడం కోసం రెండు రోజులపాటు మోత్కూర్‌లో జరిగే ఈ శిక్షణ తరగతులలో మోత్కూర్, ఆత్మకూర్, గుండాల, అడ్డగూడురు మ ండలాల నుండి ముఖ్యమైన నాయకత్వం ఈ శిక్షణా తరగతులకు హాజరవుతారని మొదటి రోజు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు శిక్షణా తరగతులు ప్రారంభిస్తారని, రెండోరోజు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగీర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి. రాచమల్ల రాములమ్మ, మండల నాయకులు అంజయ్య, పటణ నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# ఫిట్నెస్ అందరికీ అవసరమే: మహేందర్‌రెడ్డి

ఆలేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



ఫిట్నెస్ జిమ్‌లు క్రీడాకారులకు మాత్రమే కాదని అందరికి అవసరమే అని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో మంతపురి రోడ్డులో అసుయయంత్రం పద్మశ్రీ అవార్డు గ్రహిత చింతకింది మల్లేష్ నివాసం ఆవరణంలో గొంగిడి మహేందర్‌రెడ్డి సొంత నిధులతో ముస్లిం మైనార్టీ సోదలకు జిమ్ సెంటర్‌ను ప్రారంభోత్సవం చేశారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మైనార్టీ నాయకులు మహేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కోఆప్షన్ మెంబర్ ఎండీ రియాజ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మైనార్టీ పట్టణ అద్యక్షులు ఎంపీ షబూ, గాపుర్ అజు, మహమ్మద్, ఆషు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా పోరెడ్డి శ్రీనివాస్

ఆలేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



మున్నూరు కాపు సంఘం సమావేశం అంగం కార్యాలయం ఆవరణలో ఆదివారం పూర్వపు స ంఘ ం అద్యక్ష, ప్రధాన కార్యదర్శి యేలుగల స్వామి, అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆలేరు మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎనుకున్నారు. గౌరవాధ్యక్షులుగా యేలుగల పాపయ్య, దీక్ష కార్యదర్శులుగా పోరెడ్డి శ్రీనివాస్, అంజయ్య ఉపాధ్యక్షులుగా గాండ్ల రమేస్, తోట బాలరాజు, గుండారం శ్రీనివాస్, కందు యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఎలుగల శివ, కార్యదర్శులుగా సోమశెట్టి మహేందర్, లక్కాకుల ఉప్పలయ్య, మడికొండ బాలరాజు, ప్రచార కార్యదర్శిగా బాపెట్టి రమేష్, కోశాదికారిగా పత్తిరాములు, కార్యవర్గం కార్యవర్గ సభ్యులుగా ఎలుగల మహేందర్, పూల మహేందర్, వెలుగల జగన్‌మోహన్, మన్నె సంతోష్, యేలుగల వెంకటేష్, జంగిటి యాదగిరి, గౌరవ సలహాదారులుగా యేలుగల స్వామి, చిరుగ శ్రీనివాస్, యేలుగల కుమారస్వామి, పంతం కృష్ణ, పగడాల రాంబాబు, సంగు భూపతి, తదితరులు ఎన్నికయ్యారు.

# ఆడపడుచులకు అండగా సీఎం కేసీఆర్

ఆలేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ ఆడపడుచులకు అండగా నిలుస్తున్నాడని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ పరిదిలోని 12వ వార్డులో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, వార్డు అద్యక్షులు బాలరాజు, ఆత్మ చైర్మన్ జెల్లీ నర్సింహులు, సతీష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రంధాలయ ప్రారంభోత్సవం

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో సోమవారం ఉదయం 11 గంటలకు గ్రంధాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నట్లు సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా గ్రంధాలయ శాఖ అధ్యక్షుడు జడల అమరేందర్‌చే ప్రారంభించబడునని, కావున గ్రామ యువకులు, విద్యావేత్తలు, సాహితీవేత్తలు, అక్షర పఠనాపరులు, అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు, గ్రామ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కానిస్టేబుల్లుగా ఎంపికైన యువకులకు ఘన సత్కారం

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన సంపత్, నరేష్‌లు కానిస్టేబుల్లుగా ఎంపికవడంతో కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుర్రారం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు రావి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. కురారం గ్రామానికి చెందని యువకులు సంపత్, నరేష్‌లు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికవడం హర్షించదగిన విషయమని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామ యువకులు ముందుకు వచ్చి ఇంకా మంచి ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ యువతకు రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లవేళలా తోడ్పాటుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురారం గ్రామ ఉపసర్పంచ్ బూతూన్కరు నర్సిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు రేకుపల్లి మల్లారెడ్డి, కత్తుల అంజిరెడ్డి, రొండ్ల రాంరెడ్డి, పెంటపర్తి



నారాయణరెడ్డి, పెంటపర్తి రాజిరెడ్డి, మల్లారెడ్డి, మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## -రాజాపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్

రాజాపేట ప్రభాతవార్త:

ఎన్నడూ లేని విధంగా రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో పండుగ వాతావరణంలో సంబరాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను గ్రామంలోకి ఆహ్వానించి డప్పు, చప్పులతో స్వాగతం పలుకుతూ, మంగళహారతి ఇచ్చి నుదుట తిలకం దిద్దిన మహిళలు సంతోషంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పిన ఐలయ్య కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పిన ఐలయ్య కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అదేవిధంగా రేణిగుంట, పాము కుంట, కొత్త జాల, బూరుగుపల్లి గ్రామాల నుండి అధికంగా మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బతుకమ్మ పాటలు పాడుతూ ఐలయ్యకు స్వాగతం పలికారు. రాజాపేట మండలం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐలయ్య సమక్షంలో మండలంలోని కుర్రారం, రేణికుంట, పాముకుంట, కొత్తజాల, బూరుగుపల్లి గ్రామాల నుండి సుమారు 1200 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉండటంతో మార్పు మొదలైందని భావిస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్యని గెలిపించుకుంటామని మహిళలు ధీమా వ్యక్తం చేశారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచి శీలం రమాదేవి, గౌర భక్కులు, పాండరీ, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్, పాండవుల బసవయ్య, రఘ ఋనాద పురం అధ్యక్షులు రమేష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. హమాలి సంఘం సభ్యులు, నాయకులు బీర్ల ఐలయ్యకు శాలువాతో సత్కరించి ఎన్నికలలో తమ మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.



# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా తుర్కపల్లి మండలం పెద్దతండా గ్రామానికి చెందిన ధనావత్ భాస్కర్ నాయక్‌ను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కొమ్మురి శెట్టి నర్సింహులుని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల అయిలయ్య నియామక పత్రం అందజేశారు. నియామకానికి సహకరించినా టీపీసీసీ అధ్యక్షులు ఎనముల రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డ వెంకటరెడ్డి యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసరపు యాదగిరి గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కానుగంటి శ్రీనివాస్, ధనవత్ మోహన్‌బాబు నాయక్, సర్పంచ్ బానోత్ బాబు నాయక్, ఎన్.ఎన్.యూ.ఐ నియోజక వర్గ అధ్యక్షులు గడ్డమిది నిఖిల్‌గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు సొన్నయిల రఘు, మండల ఉపాధ్యక్షులు



భూక్యారాజారం నాయక్, సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేశ్, నాయకులు సురేందర్ నాయక్, శివ గౌడ్, ప్రవీణ్, ఆగబుషి, విజయ్ నాయక్, సాగర్, నరేందర్ శంకర్, వెంకటేశ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు సముచిత స్థానం బిజెపితోనే సాధ్యం

మంథని - ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలకు బహుజనులకు సముచిత స్థానం భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ,బెస్లెపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 80మంది మహిళలు వివిద పార్టీల నుండి బిజెపిలో చేరగా వారికి పార్టీ కార్యలయంలో సునీల్‌రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పటానికి ఈ చేరికలే నిదర్శనమన్నారు. బిజెపి పార్టీద్వారనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ద్వార మంథనిలో జరగిన అబివృద్ది శూన్యమన్నారు. ఈ సారి రాష్ట్రంలో మంథనిలో బిజెపి జెండా ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది పోతవేణ క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు రాజేందర్,మహిళా అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, బూడిద తిరుపతి, ఎల్క సదానందం, ఆరె ఒదెలు, బోసెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి




# జాలలో కానిస్టేబుల్‌కు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం జాల గ్రామంలో ఆదివారం కానిస్టేబుల్‌గా ఎన్నికైన కర్ణాకర్‌ను గ్రామపంచాయతీ వద్ద సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి సన్మాని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంధముల నర్సింహులు, మొగిలి ఇస్తారి, కున్యాల మల్లారెడ్డి, గుర్రాల కనకయ్య, గుర్రాల బాలయ్య, భగత్ సింగ్, గుర్రాల గణేష్, మొగిలి వెంకటయ్య, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, దుబ్బల కనకయ్య, కొల్లూరి మధు, ఠాగూర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండేరు చెరువుల మహేంద్ర యూత్ కమిటీ ఎన్నిక

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కొండేరు చెరువు గ్రామంలో మహేంద్ర యువసేన కమిటీ మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తోకల నరసింహులు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా కర్రే కరుణాకర్, ఉపాధ్యక్షులుగా ఉచ్చంతల రాకేష్, సెక్రెటరీ జనరల్‌గా గాజే ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా తోకల భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బచ్చం మహేందర్, కార్యదర్శిగా తోకల నర్సింహులు, కోశాధికారిగా ఎల్మ రాజు, కార్యవర్గ సభ్యులుగా కర్రే చిన్న గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు కనకయ్య, ఉప సర్పంచ్ పండుగ పెద్దులు, మాజీ సర్పంచ్ ఉప్పరి నరేష్, పిట్టల ఆంజనేయులు, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, మాలోత్ శ్రీకాంత్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కళ్లెం సాయికుమార్

ప్రభాతవార్త, బొమ్మలరామారం :

యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కళ్లెం సాయికుమార్‌గౌడ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆదివారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ అందజేశారు. అనంతరం సాయికుమార్‌గౌడ్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు రావడానికి నా వంతు కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగ దంపతులకు ప్రతి నెల 15 కిలోల బియ్యం పంపిణీ



నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన దివ్యాంగ దంపతులైన కోట కరుణాకర్ శైలజలకు ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ మాజీ కార్యదర్శి రాచకొండ రామ్మోహన్‌రావు ప్రతినెల 15 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్ ్లక్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సాంఘిక సామాజిక సేవలో లయన్ ్లక్లబ్ ఎప్పటికీ ముందుంటుందని, అదేవిధంగా దివ్యాంగులైన వీరికి ప్రతినెల ఉచితంగా బియ ్యం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాత రాచకొండ రామ్మోహన్‌రావు, కూరగాయల దాత క్రి సూర్యనారాయణరెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, లయన్ ్లక్లబ్ కార్యదర్శి రామస్వామి, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, కొప్పుల రంగారెడ్డి, క్రి సూర్యనారాయణరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, షేక్ యూసుఫ్, రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవడంతో తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి



హుజూర్‌నగర్ అక్టోబర్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెం గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగం సంపాదించిన ఉద్యోగులకు సర ్పంచ్ కీత జయమ్మ ధనమూర్తి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డిలతో కలిసి నూ తనంగా ఉద్యోగం సంపాదించిన పిల్లుట్ల సాయి జూనియర్ లైనెమెన్, చింతకుంట్ల మహేష్ సివిల్ కానిస్టేబుల్, పొట్ట సాయి సివిల్ కానిస్టేబుల్, పాయిలి పవన్ టిఎస్ఎస్‌పి, పిల్లుట్ల నవీన్ ఎక్సైజ్ కానిస్టే బుల్‌లను హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, గ్రామ సర్పంచ్ కీతా జయమ్మ ధనమూర్తిలచే శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ఒక ప్రణాళికతో చదవడం వలన జీవితంలో మంచి ఉద్యోగాలను సంపాదించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చింతకుంట్ల కల్పన లక్ష్మినారాయణ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కస్తాల కోటమ్మ రామయ్య, మాజీ వైస్ ఎంపిపి మల్లేపల్లి వీరబాబు, 4వ వార్డు మెంబర్ చింతకుంట్ల విజయ రవి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కీతా అప్పారావు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ ్యక్షులు కీతా కృష్ణమోహన్, మండల రైతు సంఘం అధ్యక్షులు చింతకుంట్ల శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మల్లేపల్లి నరసింహారావు, మండల యూత్ సెక్రటరీ కీతా సుధాకర్, శివాలయ కమిటి చైర్మన్ అంకతి వెంకటేశ్వర్లు, పాయిలి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు చారెడు జీతం బారెడు కష్టం

### -సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు



పెద్దవూర, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

ఆశాలకు చారెడు జీతం ఇచ్చి కష్టం చేయించుకుంటున్నారని తక్షణమే వీరికి ఫిక్స్డ్ వేతం రూ.18వేలుగా నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దవూరలో ఆశాలకు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఆశాలపై నిర్బంధాలు ప్రయోగిస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. 14వ రోజు సమ్మె సందర్భంగా మాట్లాడుతూ ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ అనేక ప్రభుత్వ స్కీంలల్లో సర్వే నిర్వహిస్తూ అనేక ఒత్తిడులకు గురవుతున్న ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఉదో ్యగ భద్రత కల్పించాలని పిఎఫ్ఈఎస్ఐ ప్రమాదభీమా సౌకర ్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆశావర్కర్స్ యూనియన్‌తో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రాంచంద్రయ్య, వెంకటమ ్మ, శోభ , సత్యమ్మ, కలమ్మ, మంగమ్మ, ఎల్ వెంకటమ్మ, సత్తెమ్మ, సత్యావతి, రాణి, శివలీల, అన్నపూర్ణ , రమణ, పద్మ, రేణుక, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీలో నూతన విద్యా విధానంపై వన్డే అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఐక్యూఎసి ఆధ్వర్యంలో న్యాక్ సి వోస్ పీవోస్ మ్యాపింగ్ అండ్ అటైన్మెంట్ అనే అంశంపై ఆదివారం వన్డే వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వెంకట శివ న్యాక్ ఎక్స్పర్ట్, ప్రొఫెసర్ నరసరావుపేట గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ వారిచే ఉపాధ్యాయులకు ప్రతీ ఒక కాలేజీ న్యాక్, ఎన్‌బిఎ అక్రిడేషన్ పొందే క్రమంలో సిఓఎస్ పీవోస్ మ్యాపింగ్, అటైన్మెంట్ అవుట్ కం బేసిడ్ ఎడ్యూకేషన్ యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ



కార్యక్రమంలో కళాశాలకు చెందిన 75 మంది ఉపాధ్యాయులూల్గొని అవుట్ కం బెస్ట్ ఎడ్యూకేషన్ ప్రాముఖ్యత క్షుణ్ణంగా నేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళావాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ కళాశాల రానున్న కాలంలో న్యాక్ అక్రిడేషన్, ఎన్‌బిఎ అక్రిడేషన్ పొందే క్రమంలో తమ కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన కల్పించాలని ఒక ముఖ్య ఉద్దేశ్యంతో తమ కళాశాల చైర్మన్ దాసరిప్రశాంత్ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు రూపం దిస్తున్నారని, తద్వారా ఉపాధ ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి నూతన విద్యా విధానాలు, వాటి ప్రాముఖ్యత తెలుసుకోవడం జరుగుతుందని, తద్వారా ఉపాధ్యాయులు విదా ్యర్థులకు చక్కటి సృజ న్మాతకత కలిగిన విద్యను అందించడానికి వీలుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య, రాంమోహన్, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ శ్రీధర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.




## హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎం సిపిఐ (యు) అభ్యర్థిగా వస్కుల సైదమ్మ

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త



బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ భాగస్వామి పక్షాలు బలపర్చిన హుజూర్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎం సిపిఐ (యు) అభ్యర్థిగా వస్కుల సైదమ్మనుప్రకటించారు. ఈ సం దర్భ ంగా వస్కుల సైదమ్మ మా ట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆకాం క్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజల ఆశలన్నీ అడియాసలు చేసిందన్నారు. మూతపడిన పరిశ్రమలు తెరిపిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం అవి తెరిపించకపోగా ఉన్న పరిశ్రమలు అనేకం మూతపడ్డాయన్నారు. కెజి టు పిజి విద్య, డబుల్ బెడ్‌రూంలు, ఇంటికో ఉద్యోగం కలగానే మిగిలిందన్నారు. కాంట్రాక్ట్ వర్కర్ల క్రమబద్దీకరణకూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకన్న, నజీర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, మాతంగి విశాలాం ధ్ర, అంగడిపుష ్ప, సుకన ్య, మౌనిక, మరియమ్మలు సైదమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థిగా నియమించిన ఎం సిపిఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, బిఎల్ఎఫ్ చైర్మన్, ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి రవి, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్‌లకువస్కుల సైదమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఐషర్ 4వ వార్షికోత్సవం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని ఐషర్ ట్రాక్టర్ షోరూం 4వ వార్షికోత్స వాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐషర్ ట్రాక్టర్ యాజమాన్యం గత నాలుగు సంవత్స రాలుగా రైతులకు మెరుగైన సేవలందిస్తుందని, భవిష్యత్‌లో కూడా ఇంకా మరిన్ని సేవలందించి రైతులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐషర్ ట్రా క్టర్ షోరూం యజమాని పొల్లా నరసింహారావు, మాజీ సహకార సంఘం చైర్మన్ కొడాలి భాస్కర్‌రావు, శ్రీకళ ఇంజనీరింగ్ వర్ ్క యజమాని సుధాకర్,సిబ్బంది మల్సూ ర్, మమత తదితరులు పాల్గొన్నారు.

## కప్పలకుంటతండలో బతుకమ్మ చీరెల పంపిణీ

మేళ్ళచెరువు అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని కప్పలకుంటతండ గ్రామంలో ఆదివారం మహిళలందరికీ బతుకమ్మ చీరెలను అందజేశారు. తండలోని మహిళలంతా చీరెలు నాణ్యతగా ఉన్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ లక్ష్మి మంజునాయక్, కార్యదర్శి కొత్త ఉపేందర్, వార్డుసభ్యులు, గ్రామ పెద్ద లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## దళిత బంధు లబ్దిదారులకు అవగాహన

తిరుమలగిరి 08 ప్రభాతవార్త

నాగారం, తుంగతుర్తి మండలాల దళిత బంధు లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఈ మండలాల్లో దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన వారు ఈ పథకం ద్వారా పొందే యూనిట్‌ను సక్రమంగా నిర్వహించుకోని లబ్ది పొందాలన్నారు. ప్రతి దళితుడు ఉన్నత స్థానంలో ఉండాలనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకం తీసుకవచ్చారని ఈ పథకం ద్వారా లబ్దిదారులు ఉపాధి పొంది ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆయన సూచించారు. ఈ




కార్యక్రమంలో నాగారం, తుంగతుర్తి మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, తాటికొండ సీతయ్య, రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బిడి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వేములవాడ, ప్రభాతవార్త.



బిడి కార్మికులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో కార్మికుల సమస్యలన్ని పరిష్కారం అవుతాయని, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేములవాడ పట్టణంలోని 15వ వార్డు సంతోష్ నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో బిడి కార్మికులు, స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ లక్ష్మీనర్సింహ రావు వేములవాడకు రావడం చాలా ఆనందంగా ఉందని, వారు రావడం అదృష్టంగా భావిస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, చల్మెడను భారీ మెజారిటీతో గెలుపించుకొని, తమ పెండింగ్ పనులను పూర్తి చేయించుకుంటామని అన్నారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ బిడి కార్మికులందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడంతోపాటు ఇండ్లల్లో డ్రైనేజీ, విద్యుత్, ఇతర అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి నిరంతరం ప్రక్రియ అని, అర్హులందరికీ నూటికి నూరు శాతం గృహలక్ష్మి పథకం అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటికే ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నామని, వచ్చే 5 ఏళ్లల్లో మిగతా సమస్యలన్ని పరిష్కరిస్తామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలానే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నామని, ఐకమత్యంగా వేసే ఓట్లు అన్ని తమ బాధ్యతను మరింత పెంచుతాయని అన్నారు. వారి వెంట ఎంపిపి బండ మల్లేశం యాదవ్, రైతు బంధు సమితి పట్టణ అధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, సెస్‌మాజీ డైరెక్టర్ రామ తీర్థపు రాజు, నాయకులు గజానంద రావు, గుడూరి మధు, గోపు బాలరాజ్, ముద్రకోల వెంకన్న, రాజేశం గౌడ్ తదితరులున్నారు.

## గృహలక్ష్మి పథకంతో పేదింటి కళ సహకారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఇళ్లులేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిప గృహలక్ష్మి పథకంతో పేదింటి కళ సహకారం కానున్నట్లు గ్రామ సర్పంచ్ మోతె రాజిరెడ్డి అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలోని 30 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, స్థలం ఉండి నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం ప్రభుత్వం అందచేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మంజూరైన పలువురు లబ్దిదారులకు ప్రొసీడింఢ్ పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, నాయకులు కమ్మరి రాజరాంలతో పాలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జానారెడ్డిని కలిసిన దేవరకొండ మాజీ శాసన సభ్యులు బాలునాయక్

నేరేడుగుమ్మ 08 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ హోంమంత్రి కుందూరు జానిరెడ్డిని దేవరకొండ మాజీ శాసన సభ్యులు ఆదివారం నాడు కుందూరు జయవీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా దేవరకొండ మాజీ శాసన సభ్యులు బాలునాయక్ జయవీర్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, వెంకటయ్యగౌడ్, గిరి యాదవ్, మధు, కిషన్ నాయక్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



జాజిరెడ్డిగూడెం మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం లక్ష్మికాంత్‌రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట సోమేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ మెంబర్‌కు సన్మానం

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ కందుకూరి లక్ష్మయ్యను స్థానిక పిఆర్‌టియు నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, ఉపేందర్‌రావు, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆడ పడుచులకు పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పలువురు మహిళలకు అందచేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ శ్రీహరి ఎల్‌డిసి శిరీష, సీఈఓ పద్మలతో పాటు ఐకేపీ విఓలు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తుంగతుర్తి 08 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982-83 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుమారు ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు 40 మంది పాల్గొని ఆ రోజుల్లో జరిగిన వారి స్మృతులు నెమరు వేసుకున్నారు. పదవ తరగతి వరకు తుంగతుర్తిలో చదివి ఉన్నత విద్యతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ అందరు ఒక దగ్గరికి చేరి ఆనాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో పలకరించుకున్నారు. సుమారు 40 సంవత్సరాల తర్వాత అందరు ఒకచోట చేరి ఎంతో ఉత్సాహంగా ఆనందోత్సవాల నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు మల్లె కృష్ణమూర్తి, భీమిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కొండే సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఒరుగంటి అంతయ్య, రామయ్య, సత్యనారాయణ, సంతోష్‌లను పూలమాలలు, బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు పూర్వ విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రదానోపాధ్యాయుడు యాకయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన బుద్దా శ్రీనివాస్, ఎం.సురేందర్‌రావు, ఒరుగంటి శోభన్‌బాబు, అంబటి రమేష్, జి.రమేష్, సోమయ్యలకు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహా సౌరయాగం

జాజిరెడ్డిగూడెం 08 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవా లయంలో ఆదివారం మహా సౌం యాగం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అభిషేకం, అల ంకరణ అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, కర్నాటి నాగేశ్వరరావు, చంద్రశేఖర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల, కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జాజిరెడ్డిగూడెం 08 ప్రభాతవార్త

గొల్ల కురుమల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం ఆదివారం మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్, బిఆర్ఎస్ నాయకులు మెండే సురేష్ యాదవ్, రాజు యాదవ్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గడప..గడపకు...ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 08, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప..గడపకు..ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ కట్ట మైసమ్మ ఆలయం నుంచి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ కమిటీ క్యాంపెయిన్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫేస్టోలో ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. కిరాణా దుకాణాలు, సెలూన్ షాప్‌లు, టిఫిన్ సెంటర్‌లు, చికెన్ సెంటర్‌లు, బట్టల షాపులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, వంటగ్యాస్ దర 500 రూపాయలకే అందించనున్నట్లు సంగీతం వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్



నాయకులు ఆకునూరి బాల్‌రాజు, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా కార్యదర్శి వెంగళ అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, డిసిసి మల్లేశం గౌడ్, తాటికొండ శ్రీనివాస్, రెడ్డిమల్ల భాను, చిందం శ్రీనివాస్, అకినే సతీష్, జడల రాజు, పైసా అంజనేయులు, యాదయ్య పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ప్రకటించినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... 70 సంవత్సరాల నుంచి తెలంగాణలో ఏప్రభుత్వం పసుపు బోర్డు ప్రకటించకుండా మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారు కానీ ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు భరోసా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు మంజూరు చేశారని, అంతేకాకుండా తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వాన్ని ది పూర్తి వాటా ఉందని రానున్న రోజుల్లో బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా రైతులు కోరుకుంటున్నారని అన్నారు. అలాగే దళిత బంధు పేరుతో లక్ష ,రెండు లక్షల వరకు రూపాయలు వసూలు చేస్తున్నారని, బిసి బంధు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, రానున్న ఎలక్షన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే ను డిపాజిట్ లేకుండా ఓడించాలని మెజార్టీతో బిజెపిని గెలిపించాలని కోరారు. అలాగే పసుపు బోర్డు ప్రకటించినందుకు నరేంద్ర మోడీ కి రైతుల పక్షాన, ఓదెల మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మండల వైస్ ప్రెసిడెంట్ ఎంబాడి



మల్లేశం, బూత్ అధ్యక్షులు మెరుగు సారంగం, రామినేని రాజేంద్ర ప్రసాద్, పైడిపల్లి రమేష్, శాతల్ల కుమార్, వంగరి చందు, గొర్ల సాయి, చింతం సత్తయ్య, బుద్దే స్వామి, మేకల రవి, బోడకుంట హరీష్, తోట రాజయ్య, రామగిరి కృష్ణ, క్యాతం సాయి, రైతులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చిల్వాకోడూర్ గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బిఆర్ఎస్‌లోకి చేరిక

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ అల్లాడి వేణు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.అల్లాడి వేణు వెంట 20 మంది కార్యకర్తలకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్,పభాతవార్త :



తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎనిమిదవ డివిజన్‌లో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ శ్రేణులు ,ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని,బంగారు తెలంగాణ బిఆర్ఎస్ కేసీఆర్ సీఎం గారితోనే అభివృద్ధి చెందిదన్నారు.రానున్న ఎన్నికల్లో మానకొండూర్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఆశీర్వాదించాలని కోరారు.కార్యక్రమంలో కార్పోరేటర్ సల్ల శారద రవిందర్,బిఆర్ఎస్ అలుగునూర్ అధ్యక్షులు జాప శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు సల్ల మహెందర్,సిల్ల పరశరాములు తదితరులుపాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో సన్మానం

కుంటాల, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని మారుమూల గ్రామమైన దౌనెల్లి నుంచి సివిల్ కానిస్టేబుల్‌కు ఇటీవల ఎన్నికైన కొండూర్ లక్ష్మణ్ దౌనెల్లి, కుంటాల బీజేవైఎం టీమ్ తరపున ఆదివారం రోజున కుంటాల ఇలవేల్పు గజ్జలమ్మ సన్నిధిలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మీరు చేసే సేవలు పదిమంది ఆదర్శవంతంగా ఉండి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండలం బీజేవైఎం ప్రెసిడెంట్ ముత్తేష్ యాదవ్, ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శులు సాయినాథ్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సభకు తరలివెళ్లిన మంథని నాయకులు

మంథని - ప్రభాతవార్త

ముదిరాజ్ హక్కుల సాధనకోసం రాష్ట్ర రాజధానిలో ఆదివారం చేపట్టిన మహాసభకు మంథని నుండి ముదిరాజ్ నాయకుడు పోతరవేణ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మంథని పట్టణం లోని బోయినిపేట, గంజపడుగు, ముత్తారం, కమాన్‌పూర్, జూలపల్లి ప్రాంతాల నుండి క్రాంతికుమార్ ఆధ్వర యంలో ప్రత్యేక బస్సుల్లోల ముదిరాజ్‌లు తరలివెళ్లారు.

## ముదిరాజుల ఆత్మగౌరవ సభకు బయలుదేరిన ముదిరాజులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి ముదిరాజుల సంఘం సభ్యులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఇరవేణి రాజు, ఉప సర్పంచ్ ఇరవేణి రమేష్ మాట్లాడుతూ.... సికింద్రాబాద్ లో నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు బస్సులలో పెద్ద ఎత్తున హాజరై ముదిరాజుల హక్కులను సాధించుకొనుటకై సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు ముదిరాజ్ బిడ్డ పాటుపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరవేణి రమేష్, సంఘం అధ్యక్షులు ఇరవేణి రాజు, పైడి సదానందం, శంకరయ్య, మొండయ్య, రాజయ్య తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ దయ అందరిపై ఉండాలి

జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



శ్రీలోకమాత పోచమ్మ తల్లి 61వ వార్షికోత్సవ సందర్భంగా మహిళలు పోసిన ఒడిబియ్యాన్ని అన్నప్రసాదంగా ఆదివారం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి దయ అందరిపై ఉండాలని,అమ్మవారు అందరిని చల్లగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు,తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి,గిరి నాగభూషణం,పట్టణ ప్రముఖులు,ప్రజలు,పెద్ద ఎత్తున మహిళలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా దుబ్బయ్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా జాబితాపూర్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు గున్న దుబ్బయ్యను,పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు నియామకం చేయడం పట్ల పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,బోయినపెల్లి ఆనందరావులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో మీడియా సహకరించాలి



**కోదాడ రూరల్, ప్రభాతవార్త:**
సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకమైనవని కోదాడ డిఎస్పి ప్రకాష్ అన్నారు. ఆదివారం మార్కెట్ కమిటీ అతిథి గృహంలో మీడియా వారి వాహనాల గుర్తింపుకార్డుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మీడియా బాధ్యతలు అత్యంత కీలకమైనవి అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేయడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. మీడియా వారి విధి నిర్వహణలో పోలీష్ సహకారంతో ఉంటుందన్నారు. వాట్సాప్ గ్రూప్‌లో శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే తప్పుడు సమాచారాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలు గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అక్రమంగా డబ్బు రవాణా తదితర అంశాలపై పోలీసు నిఘా పెంచామన్నారు. ఇటువంటి కార్యకలాపాలపై మీడియా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్నగౌడ్ మాట్లాడుతూ..మీడియా సేవలకు పోలీసుల సహకారంతో ఉండాలన్నారు. సమాచార సేకరణకు వెళ్లే మీడియా ప్రతినిధులకు పోలీసుల ద్వారా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ యంత్రాంగానికి మీడియా సహకారం అందిస్తామన్నారు. అనంతరం డిఎస్పిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ, సీనియర్ జర్నలిస్టు పల్లా రామకృష్ణ, వెన్నబోయిన పూర్ణచంద్రరావు, సైదులు, వెంకటనారాయణ, లక్ష్మణ్, సురేష్, భద్రం వెంకన్న, శ్రీకాంత్, నాగరాజు, రాము, లక్ష్మినారాయణ, వాసు, గోపాల్, నజీర్, శ్రీహరి, రమేష్, గోపి, వేణు, సత్యరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ఇచ్చి లిక్కర్‌తో పేదలను దోచుకుంటున్న ప్రభుత్వం





## మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8ః**
రైతు బంధు ఇచ్చి లిక్కర్‌పై అధిక ధర వసూలు చేస్తూ పేద ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటుందని మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. అదివారం హాలియాలో జానా తనయుడు కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిదన్నారు. పేదలకు న్యాయం జరగా లంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని అదరిస్తే మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. రాష్టంలో 60 ఏళ్లలో కాంగ్రెస్ ఖపర్టీ 75వేల కోట్ల అప్పు చేసే 9 ఏళ్లలో బీఅర్ఎస్ ప్రభుత్వం 5.65 లక్షల కోట్ల అప్పు చేసిందని, అదే విధగా దేశంలో మోదీ ప్రభుత్వం 112 లక్షల కోట్లు ఖర్చు చేసిం దన్నారు. రైతుబంధు పేద మధ్యత రగతి రైతులకు డబ్బులు ఇస్తూ లిక్కర్‌పై పెంచిన ధరలతో ఒక కుటుంబం నుంచి 40వేలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో మద్యం, డబ్బు లేకుండా పోటీ చేయాలని సవాల్ చేసినా స్వీకరించలేదని, ఉప ఎన్నికల్లో నన్ను ఓడించడానికి శతవిదాల ప్రయత్నం చేసినా దగ్గరి ఫలితం మాత్రమే సాధించినట్లు తెలిపారు. ఉచిత కరెంటు మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటు ఇస్తుందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకుంటూ వారికి అండగా ఉంటానని, సమన్వయంతో పని చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయా లన్నారు. అంతకు ముందు హాలియా ప్రధాన సెంటర్‌లో తరలి వచ్చిన కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. క్రేన్ సహాయంతో భారీ గజమాలను జైవీర్ మెడలో వేశారు. కార్యకర్తల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యక్షత వహించగా కార్య క్రమంలో పీసీసీ రాష్ట కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, నాయకులు యడవల్లి రంగ సాయిరెడ్డి, యడవల్లి నరేందర్‌రెడ్డి, నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్ యాదవ్, జూపల్లి శ్రీనివాస్, కుక్కడాల అంజ నేయులు, వెంపటి శ్రీనివాస్, భాస్కర్‌నాయక్, మేరెడ్డి వెంకటరాహుల్, మండలాల అధ్యక్షులు అంకతి సత్యం, పబ్బు యాదగిరిగౌడ్, బుచ్చిరెడ్డి, కృష్ణనాయక్, చంద్రశేఖర్, పెద్దిరెడ్డి, పొదిల కృష్ణ, అంజనేయులు, సైదులు, రాజశేఖర్‌రెడ్డి,పగడాల నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తున్నా ఆశీర్వదించండి : ఎమ్మెల్యే కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డి



**చండూరు, 8అక్టోబర్, ప్రభాతవార్త:**
మునుగోడు ఉప ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి ఇచ్చిన శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నానని, నియోజక వర్గాన్ని అన్ని విదాల అభివృద్ధిపరుస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు అంగడిపేట మున్సి పాలిటీలోగల బిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగి గృహలక్ష్మి లబ్దిదారుల ఇండ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోలేదని మాజి ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అన్ని వర్గాలవారికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తున్నారని ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెర వేరుస్తున్నారని. అందులో భాగంగా చండూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.తాను నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నాన న్నారు. సిసి రోడ్లు,డ్రైనేజి,తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ,ప్రజల సమస్యల తీర్చడం కోసం అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. గృహలక్ష్మి పథకంలో ఇండ్లు రానివారు నిరాశ చెందవద్దని,పైరవీలకు తావులేకుండా అందరికి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు..కెసిఆర్ మళ్లి ముఖ్యమంత్రి అయితే అభివృధ్ధ పనులు ఇంకా ఎక్కువగా జరుగు తాయని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. అనంతరం ఇడికుడ గ్రామంలో డబుల్‌రోడ్డు నిర్మాణా నికి, గొల్లగూడెం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, రైతుసేవసహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, సర్పంచులు నర్సిరెడ్డి, నల్ల లింగయ్య, చొప్పరివారి గూడెం సర్పంచ్ చొప్పరి అనురాధవెంకన్న యాదవ్,ఎంపిటిసి గొరిగె సత్తయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అనెపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, ఎంపిడివో యాకూబ్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ,బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ పట్టణంలో మన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభం

## భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి





**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**
భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పోచంపల్లి పట్టణంలో 1 నుండి 13 వార్డుల్లో బైక్‌పై ర్యాలీగా పర్యటించి సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు, భవనాలకు, కుల సంఘాల కమ్యూనిటీ భవనాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ముందుందని, ప్రజలందరూ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, కౌన్సిలర్లు ధారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కుడికాలు అఖిలా బలరాం, కర్నాటి రవి, గుండు మధు, పెదద్ల చక్రపాణి, కోఆప్షన్ సభ్యులు జల్ది నరసింహ, అజ్జు, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్, ప్రధాన కార్యదర్శి గుణిగంటి మల్లేష్ గౌడ్, కార్యదర్శి సీత శ్రవణ్ కుమార్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు కొమ్ము శ్యాము, భువనగిరి యువజన విభాగం మాజీ అధ్యక్షుడు చింతకింది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ సాధించేవరకు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలి

## సీనియర్ న్యాయవాది రవీందర్‌పిలుపు

**నాంపల్లి, 8అక్టోబర్, ప్రభాతవార్త:**
నాంపల్లిన్ని రెవెన్యూ డివిజన్ సాధించేవరకు జెండాలు ఎజెండాలు పక్కన పెట్టి మాతృభూమికోసం పనిచేయాలని సీనియర్ న్యాయవాది రవీందర్‌పిలుపునిచ్చారు. పూర్వ తాలుకా కేంద్రమైన నాంపల్లిన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని గత 25రోజులుగా వివిధ రూపాలలో స్థానిక అమంబేద్కర్ చౌరస్తాలో ఉధ్యమం చేస్తున్న ఉధ్యమకారులకు సీనియర్ న్యాయవాది రవీందర్ ఆదివారం సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ ఉధ్యమకారులు ప్రజలందరికోసం కొట్లాడుతున్నారని వారికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు.గత 40ఏళ్ల క్రితం తాలుకాగా ఏర్పడిన నాంపల్లికి మంచి చరిత్ర ఉందని ,రాజకీయ నాయకులు తమ జెండాలను ,ఎజెండాలను పక్కన పెట్టి రెవెన్యూ డివిజన్ సాధన ఉధ్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.దీక్ష కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గాలెంక గురుపాదం,కాంగ్రెస్ పార్టీ నేత గాదెపాక వేలాద్రి, బిజెవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్‌గౌడ్, వార్డు మెంబర్ పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ,యువనేత రాగిఫణి శ్రవణ్‌కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, ఎంజెఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పూదరి సైదులు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు బుష్పాక శాంతికుమార్, డోలుదెబ్బ మండల కన్వీనర్ పన్నాల మల్లయ్య యాదవ్, రేవల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

